PRGI NO : TGTEL/26/A2002

EDITOR: PEMBI MAHENDHAR

# నవగీతం

NAVAGEETAM DINAPATHRIKA

తెలుగు దినపత్రిక

హైదరాబాద్ | సంపుటి : 1 | సంచిక : 76 | పేజీలు : 8 | ఆదివారం 16 ఆగస్టు 2026 | వెల : 4/-

PRGI.NO.TGTEL/26/A2002

నవగీతం

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

నవగీతం తెలుగు దినపత్రిక లో పనిచేయుటకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లాల్లో నియోజకవర్గ ఆర్సీ ఇంచార్జీలు, మండలాల వారీగా విలేకరులు కావలెను.

ఆసక్తి గలవారు సంప్రదించండి.

Cell: +919912484184

Email: navageetamnews@gamil.com

Website: www.navageetam.com



# నక్సలిజం అంతమైంది..

కానీ 'దిమాగీ నక్సల్స్' ఇంకా ఉన్నారు: మోదీ

సాయుధ నక్సలిజం దాదాపుగా అంతమైందన్న మోదీ

మావోయిస్టు భావజాలం ఇంకా కొనసాగుతోందని హెచ్చరిక

'దిమాగీ నక్సల్స్'ను గుర్తించి ఒంటరి చేయాలని పిలుపు

2014లో నక్సలిజం నిర్మూలనకు నిర్ణయించామని వెల్లడి

నక్సలిజం చివరి దశలో ఉందని ప్రధాని వ్యాఖ్య

*దేశంలో సాయుధ నక్సలిజం, మావోయిస్టు హింసను దాదాపుగా అంతం చేశామని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. అయితే మావోయిస్టు భావజాలం మాత్రం ఇంకా కొనసాగుతోందని హెచ్చరించారు. ఆ ఆలోచనా విధానంతో ఉన్న వారిని 'దిమాగీ నక్సల్స్'గా పేర్కొన్నారు. ఇలాంటి వ్యక్తులు అవకాశాల కోసం ఎదురుచూస్తున్నారని, సమాజంలో హింస, అశాంతిని ప్రేరేపించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎర్రకోట నుంచి దేశ ప్రజలను ఉద్దేశించి చేసిన ప్రసంగంలో మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు.*



## కృష్ణా-గోదావరి జలాల్లో

# రాజీపడే ప్రసక్తే లేదు



- సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోంది
- 31 నెలల కృషి ఫలితాలు ఇప్పుడిప్పుడే కనిపిస్తున్నాయి
- తలసరి ఆదాయంలో టాప్‌లో ఉన్నాం
- రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటదన్న నమ్మకం
- అధికారంలోకి రాగానే 2లక్షల రుణమాఫీ చేపట్టాం
- గోల్కొండలో జెండా ఎగరేసిన సిఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్**

తెలంగాణ నీటి హక్కుల విషయంలో రాజీ పడేది లేదని, పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేసి రైతుల కళ్లలో ఆనందం చూస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. గోల్కొండ కోటలో నిర్వహించిన స్వాతంత్య్ర వేడకలకు సీఎం ముఖ్యఅతిథిగా హాజరై జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. విద్య, వైద్యం.. ఈ ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్య అంశాలని తెలిపారు.సంక్షేమం కోసం కృషి చేస్తున్న ప్రభుత్వం తమది అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. 80వ స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని గోల్కొండ కోటపై సీఎం జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తూ.. ఈ ప్రభుత్వ 32 నెలల కృషి ఇప్పుడిప్పుడే కనిపిస్తోందని.. తలసరి ఆదాయంలో టాప్‌లో ఉన్నామన్నారు. వ్యవసాయాన్ని పండగ చేయాలని నిర్ణయించామని తెలిపారు. రైతు బాగుంటేనే.. రాష్ట్రం బాగుంటుందన్న ముఖ్యమంత్రి.. రైతు సంక్షేమం కోసం అనేక పథకాలు చేపట్టామన్నారు. రైతు భరోసా కింద రూ.36వేల కోట్లు పెట్టుబడి సాయం అందించామని చెప్పారు. అలాగే, రైతు సంక్షేమం కోసం రూ.లక్షా 70వేల కోట్లు, రూ.2లక్షల వరకు రైతు రుణమాఫీ చేశామని వివరించారు. సన్న వడ్లకు రూ.500 బోనస్ ఇస్తున్నామన్నారు. ధాన్యం ఉత్పత్తిలో తెలంగాణ రికార్డులు సృష్టించిందని తెలిపారు. కృష్ణా-గోదావరి జలాల్లో రాజీపడే ప్రసక్తే లేదని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. తెలంగాణకు రావాల్సిన ప్రతి నీటి బొట్టును సాధించి తీరుతామన్నారు. పెండింగ్ ప్రాజెక్టులు - మిగతా 3లో

## వికాసం నుంచి వైభవం పైపు

# ఏపీ



- స్వర్ణాంధ్ర ఐదున్నర కోట్ల ఆంధ్రుల సంకల్పం
- అమరావతిలో ఘనంగా 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు
- మువ్వన్నెల పతాకాన్ని ఎగురవేసి, పోలీసు గౌరవ వందనం స్వీకరించిన సీఎం
- ప్రతిభ కనపర్చిన పోలీసులకు పతకాలు అందించిన ముఖ్యమంత్రి



**అమరావతి**

ఆంధ్రప్రదేశ్‌ను వికాసం నుంచి వైభవం వైపు నడిపిస్తున్నామని.. సుస్థిరత నుంచి స్వర్ణాంధ్ర దిశగా ముందుకు తీసుకెళ్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. 2047 స్వర్ణాంధ్ర సాధన సంకల్పం 5.5 కోట్ల మంది ఆంధ్రులు తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. 80 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్ని పురస్కరించుకుని అమరావతి రాజధానిలో ఆయన మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. పోలీసు దళాల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఆయన రాష్ట్ర ప్రజలను ఉద్దేశించి జాతీయత, దేశభక్తితో కూడిన స్ఫూర్తి దాయకమైన ప్రసంగం చేశారు. ముఖ్యమంత్రి మాట్లాడుతూ... "భారతీయులకు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు వారికి హృదయపూర్వక స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు. మనకు స్వాతంత్ర్యం అంత తేలికగా ఒక్కరోజులో ఒక్కరి పోరాటంతో రాలేదు. దశాబ్దాల పోరాటం ఎందరో మహనీయుల బలిదానం, మరెందరో అమరవీరుల ప్రాణత్యాగం మనకు స్వాతంత్ర్యాన్ని అందించాయి. 80 ఏళ్ల క్రితం మన పెద్దలు చూసిన స్వప్నాన్ని సాకారం చేద్దాం. 2047 నాటికి దేశాన్ని, రాష్ట్రాన్ని నెంబర్ 1 చేద్దామన్న లక్ష్యంతో పనిచేద్దాం. హక్కుల్ని, గౌరవాన్ని ఇచ్చిన దేశానికి మనమేం చేయాలన్న ఆలోచనతో పనిచేద్దాం. అనుకున్న లక్ష్యాన్ని సాధించడానికి వచ్చే 20 ఏళ్లు అనునిత్యం పనిచేస్తామని సంకల్పం తీసుకోవాలి. ఈ దేశానికి మనం ఏం ఇవ్వగలం అని ఆలోచించడమే 'అనే నేను...' సంకల్పం. మనం - మిగతా 3లో

## ప్రజల అవసరాలు గుర్తించి

# సంక్షేమ పాలన

అన్ని వర్గాలకు న్యాయం చేయడం కోసం కృషి

స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీలో డిప్యూటి సిఎం భట్టి



**ఖమ్మం**

తెలంగాణ ప్రజల అవసరాలే పరమావధిగా ప్రజా ప్రభుత్వం పాలన సాగిస్తోందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. కాంగ్రెస్ పాలనలో మహిళలు, విద్యార్థులు, రైతులు సహా అన్ని వర్గాలకూ సంక్షేమం అందుతోందని పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా కలెక్టరేట్‌లో తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం - మిగతా 3లో

## ప్రపంచానికి నాయకత్వం వహించే

# దిశగా భారత్

కాకినాడలో జెండా ఆవిష్కరించిన డిప్యూటి సిఎం పవన్

**కాకినాడ**

బలమైన, సమర్ధ దేశంగా ప్రపంచానికి నాయకత్వం వహించే దిశగా భారత్ అడుగులు వేస్తోందన్నారు. వికసిత్ భారత్ సంకల్పంతో ఆంధ్రప్రదేశ్ తనదైన పాత్ర పోషిస్తోందని ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. కేంద్ర ప్రభుత్వ సమన్వయంతో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతామని పేర్కొన్నారు. కాకినాడ పోలీస్ పరేడ్ మైదానంలో నిర్వహించిన స్వాతంత్య్ర దినోత్సవంలో పవన్ కల్యాణ్ పాల్గొని జాతీయజెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఒక తరం స్వాతంత్య్రం కోసం పోరాడితే.. ఒక తరం స్వాతంత్ర్యాన్ని కాపాడిందన్నారు. ల బలమైన, సమర్ధవంతమైన దేశంగా ప్రపంచానికి నాయకత్వం వహించే దిశగా భారత్ అడుగులు వేస్తోందని అన్నారు.వికసిత్ భారత్ సంకల్పంలో ఆంధప్రదేశ్ తనదైన పాత్ర పోషిస్తుందని అన్నారు. కేంద్ర సమన్వయంతో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతామని చెప్పారు.





## తిరుమలలో రద్దీ ఎక్కువగా ఉంది


- భక్తుల పరిస్థితిని గమనించి రావాలి: టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు
- భక్తులకు అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్న టీటీడీ చైర్మన్
- వారాంతపు సెలవులతో తిరుమలకు పోటెత్తిన భక్తులు
- సర్వదర్శనానికి సుమారు 18 నుంచి 20 గంటల సమయం
- వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లు నిండి శిలాతోరణం వరకు చేరిన క్యూలైన్లు
- శుక్రవారం ఒక్కరోజే రూ. 4.03 కోట్ల హుండీ ఆదాయం

నవగీతం
తెలుగు దినపత్రిక
ఆదివారం
16 ఆగస్టు 2026

# స్వాతంత్ర్య పోరాటానికి గుర్తుగా భవానీ పాఠక్ కాళీ ఆలయం

సాధారణంగా ఆలయాల్లో దేవతామూర్తులకు వేద మంత్రాలతో, స్తోత్రాలతో పూజలు నిర్వహిస్తారు. కానీ బంగాల్ దుర్గాపూర్‌లోని భవానీ పాఠక్ కాళీ ఆలయం మాత్రం ఇందుకు భిన్నం. ఇక్కడ కాళీ దేవి పీఠం కింద వందేమాతరం, జై భారత్ మాతా కీ జై అనే అక్షరాలు చెక్కి ఉంటాయి. ఇంకా ఆ ఆలయంలో నిత్యం ఉదయం పూజ, సాయంత్రం హారతి వందేమాతరం నినాదంతోనే ప్రారంభమవుతాయి. అవే మంత్రాలు, స్తోత్రాలుగా పఠిస్తారు. అంబుజా టౌన్‌షిప్‌లోని నడిబొడ్డున పురాతన మర్రి, రావి, మామిడి చెట్ల నీడలో ఉన్న ఈ ఆలయం దేశభక్తికి నిలువుటద్దంలా నిలుస్తోంది. ఆలయ గోడలపైనా నేతాజీ సుభాష్ చంద్రబోస్, రిషి బంకిమ్ చంద్ర చటోపాధ్యాయ్ వంటి స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాలు దర్శనమిస్తాయి. బయట దేవి చౌధురాణి- భవానీ పాఠక్ భారతమాత ఆశ్రమం అని రాసి ఉంటుంది. ఇక్కడ అమ్మవారిని సాక్షాత్తూ భారతమాత రూపంలో కొలుస్తారు. ఇదే అసలైన ప్రత్యేకత.





### బ్రిటన్ పాలనలో ఉద్యమకారుల రహస్య ప్రాంతం

ఈ ఆలయం ఏర్పడిన నాటి నుంచి దీనికి సంబంధించి లిఖిత పూర్వకంగా ఆధారాలు లేనప్పటికీ, స్థానిక చరిత్ర కథనాల ప్రకారం ఒకప్పుడు ఈ ప్రాంతం దట్టమైన అడవితో కూడి ఉండేది. బ్రిటిష్ పోలీసుల నిఘా నుంచి తప్పించుకోవడానికి అసన్‌సోల్, రాణిగంజ్, దుర్గాపూర్, కంక్సా ప్రాంతాలకు చెందిన సాయుధ విప్లవకారులు ఈ అడవిలోని కాళీ ఆలయం వద్ద సమావేశమయ్యేవారు. స్వాతంత్ర్య పోరాటానికి లేదా బ్రిటిష్ దళాలపై దాడికి వెళ్లే ముందు విప్లవకారులు దేశానికి బ్రిటిష్ పాలన నుంచి విముక్తి కల్పించడానికి చేపట్టాల్సిన కార్యక్రమాలపై చర్చించేవారని తెలుస్తోంది.

ఇక్కడ స్వాతంత్ర్య పోరాట చర్చలు జరిగేవని, కాళీ దేవిని వందేమాతరం మంత్రంతో పూజించి, అమ్మవారి ఆశీస్సులు పొందేవారని స్థానిక సీనియర్ ఉపాధ్యాయులు, రచయిత సుశీల్ కుమార్ భట్టాచార్య వివరించారు. కాజీ నజ్రుల్ ఇస్లామ్, ఆయన గురువు నిబారన్ ఘటక్, కుల్దిహా అడవిలో అమరుడైన సుకుమార్ బెనర్జీ వంటి ప్రముఖ ఉద్యమకారులు ఈ ప్రాంతంలో చురుగ్గా పనిచేసినట్లు చరిత్ర చెబుతోంది.

### ఆ దట్టమైన అడవే సజీవ సాక్ష్యాలుగా

ఈ ఆలయం వెనుక ఒక పెద్ద సరస్సు, భారీగా విస్తరించిన మర్రి, రావి చెట్లు, సాల్, మామిడి, సీసో చెట్లు ఉన్నాయి. ఈ పురాతనే వృక్షాలే ఒకప్పుడు ఈ ప్రాంతం ఎంత పెద్ద అడవిగా ఉండేదో చెప్పడానికి సజీవ సాక్ష్యాలుగా నిలుస్తున్నాయి. ప్రముఖ సాహితీ వేత్త రంజిత్ గుహా కూడా దుర్గాపూర్ ఒకప్పుడు దట్టమైన అటవీ ప్రాంతంగా ఉండేదని పేర్కొన్నారు. ఒకప్పటి ఈ ఆలయ అర్చకుడు (స్వర్గీయ) నందలాల్ ఛటోపాధ్యాయ కుమార్తె మిథు ఛటోపాధ్యాయ మాట్లాడుతూ- 'నేను చిన్నప్పటి నుంచి చూస్తున్నాను. ఇక్కడ అమ్మవారిని వందేమాతరం జపంతోనే పూజిస్తారు. విప్లవకారులు దేశ స్వాతంత్ర్యం కోసం వ్యూహాలు రచించడానికి ఈ ఆలయంలోనే సమావేశమయ్యేవారని మా నాన్న చెప్పేవారు.' అని గుర్తు చేసుకున్నారు.

### ప్రతి ఒక్కరిలోనూ దేశభక్తి, నూతన ఉత్తేజం!

దేవి చౌధురాణి, భవానీ పాఠక్ వంటి చారిత్రక వ్యక్తులతో ఈ ఆలయానికి సంబంధంపై అధికారిక రికార్డులు లేకపోయినప్పటికీ, ఆలయంలోకి అడుగుపెట్టగానే వినిపించే వందేమాతరం నినాదం ఇప్పటికీ ప్రతి ఒక్కరిలోనూ దేశభక్తిని, నూతనోత్తేజాన్ని నింపుతోందని స్థానికులు చెబుతున్నారు. అంబుజా టౌన్ షిప్‌కు చెందిన పృథ్వీశ్ హోర్ కూడా దీనిపై స్పందించారు. ఈ ఆలయం మిగతా వాటితో పోలిస్తే చాలా భిన్నంగా ఉంటుందని చెప్పారు. ఇక్కడ కాళీ మాతను భారత మాత రూపంలో ఆరాధించడం, పూజ సమయంలో 'వందే మాతరం' నినాదం వినిపించడం ప్రజల్లో దేశభక్తి భావనను కలిగిస్తుందని అన్నారు. చారిత్రక ఆధారాలు సరిగ్గా లేకపోయినా, తరతరాలుగా వస్తున్న స్థానిక కథనాలు, కొనసాగుతున్న సంప్రదాయాలు ఈ ఆలయానికి ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చాయి. ఒకప్పుడు దట్టమైన అడవిగా ఉన్న ఈ ప్రాంతంలో వందేమాతరంతో కాళీమాతను భారతమాతగా ఆరాధించే ఆలయం మాత్రం దుర్గాపూర్‌లో స్వాతంత్ర్య పోరాట జ్ఞాపకాలకు ప్రత్యేక ప్రతీకగా నిలిచింది.

# సప్తధార.. భారత్ అభివృద్ధికి మోదీ మాస్టర్‌ప్లాన్ ఇదే



**న్యూఢిల్లీ :** స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ దేశ భవిష్యత్ అభివృద్ధికి కీలకమైన ఏడు రంగాలను 'శక్తి సప్తధార'గా అభివర్ణించారు. దేశాన్ని ఆత్మనిర్భర్‌గా మార్చడంతో పాటు అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దేందుకు ఈ ఏడు శక్తులను మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఎర్రకోట నుంచి దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించిన మోదీ.. తయారీ రంగం, రైతులు, సాంకేతికత, గతిశక్తి, రక్షణశక్తి, హరిత ఇంధనం, సాఫ్ట్ పవర్‌ను భారత్ బలాలుగా పేర్కొన్నారు. ఈ రంగాల్లో వేగంగా ముందుకు సాగితే దేశ వృద్ధికి కొత్త దిశ ఏర్పడుతుందని చెప్పారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతిని ఉద్దేశించి ప్రసంగిస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సరికొత్త నినాదాన్ని అందించారు. సప్తధార శక్తి పేరుతో ఆయా రంగాలకు, వర్గాలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని ప్రకటించారు. ముఖ్యంగా యువతరానికి ఇచ్చే ప్రయార్టీని మోదీ పదే పదే హైలైట్ చేశారు. జెన్‌జీ ఉద్యమాల నేపథ్యంలో వారి విషయాలకు ఎక్కువ ప్రాముఖ్యత ఇచ్చారు. 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దాలనే తన సంకల్పాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వెల్లడించారు. ప్రపంచంలో అత్యధిక జనాభా కలిగిన దేశం అభివృద్ధి చెందిన దేశంగా మారాలనే సంకల్పం, దేశ ధైర్యాన్ని, ఆత్మవిశ్వాసాన్ని ప్రతిబింబిస్తుందని అన్నారు. ఈ సంకల్పం ప్రపంచం భారతదేశాన్ని భిన్నంగా చూసేలా చేసిందని ప్రధానమంత్రి పేర్కొన్నారు. ఈ రోజు భారత్ ఒక గొప్ప కలను కంటోంది. కొత్త శిఖరాలకు తీసుకెళ్లాలని పూర్తి సంకల్పంతో కలలు కంటోంది. ఆ కల ఏమిటంటే, 2047లో భారతదేశం తన స్వాతంత్ర్యానికి 100 ఏళ్లు పూర్తి చేసుకున్నప్పుడు, మనం కచ్చితంగా 'అభివృద్ధి చెందిన భారత్‌ను ' నిర్మించి, దానిని సాకారం చేస్తాం. 140 కోట్ల మంది పౌరుల కృషి, ప్రయత్నాల ద్వారా ఈ లక్ష్యాన్ని సాధించాలని మోదీ పేర్కొన్నారు. ప్రపంచంలో అత్యధిక జనాభా కలిగిన దేశం అభివృద్ధి చెందిన దేశంగా మారాలని సంకల్పించినప్పుడు, అది యావత్ ప్రపంచం ముందు భారత్ ధైర్యానికి నిదర్శనంగా నిలుస్తుందని, భారత్‌పై ప్రపంచ దృక్పథాన్ని మార్చుకునేలా చేస్తుందని ప్రధానమంత్రి అన్నారు. భారత్ కలలు, సంకల్పం గొప్పగా ఉండాలని, ఎందుకంటే గొప్ప లక్ష్యాలు దేశ సామర్థ్యాలను కొత్త శిఖరాలకు చేర్చడంలో సహాయపడతాయని ప్రధాని మోదీ అన్నారు. "మన కలలు, సంకల్పం గొప్పగా ఉండాలి, ఎందుకంటే అవి మన సామర్థ్యాలను కొత్త శిఖరాలకు చేర్చడంలో సహాయపడతాయి" అని ఆయన అన్నారు. 12 ఏళ్లలో దేశంలో జరిగిన మార్పులను, వివిధ రంగాల్లో పెరిగిన ఉత్పత్తి సామర్థ్యాన్ని ప్రధానమంత్రి ప్రముఖంగా ప్రస్తావించారు. ఈ కాలంలో రక్షణ రంగ ఉత్పత్తి దాదాపు నాలుగు రెట్లు పెరిగిందని ఆయన పేర్కొన్నారు. ఎలక్ట్రానిక్స్ తయారీ దాదాపు ఏడు రెట్లు, ఆధునిక రైల్వే కోచ్‌ల ఉత్పత్తి 21 రెట్లు, మొబైల్ ఫోన్ల తయారీ 33 రెట్లు పెరిగాయని తెలిపారు. ఇంటర్నెట్ వినియోగదారుల సంఖ్య, అలాగే పేటెంట్ల సంఖ్య కూడా దాదాపు నాలుగు రెట్లు పెరిగింది. ప్రధానమంత్రి ప్రకారం, డిజిటల్ లావాదేవీలు దాదాపు 100 రెట్లు పెరిగాయి. 25 కోట్ల మంది పౌరులు పేదరికాన్ని అధిగమించి దాని నుంచి బయటపడ్డారు. ఒకప్పుడు మనల్ని 'ఫ్రాజైల్ 5' (అతి బలహీనమైన ఐదు దేశాలు)లో ఒకటిగా పరిగణించేవారు. నేడు, మనం ప్రధాన ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా పరిగణిస్తున్నారు. 2014 నాటికి, ప్రపంచం మనల్ని 'ఫ్రాజైల్ 5' జాబితాలో బంధించింది. గత 12 సంవత్సరాలుగా, మనం వేగంగా పురోగమిస్తున్నాం. ఇరాన్-అమెరికా ఉద్రిక్తతను ప్రస్తావిస్తూ, ఇంధన సంక్షోభాన్ని ఎదుర్కోవడానికి తాము సన్నాహాలు చేశామని, అవి ఫలించాయని అన్నారు. ఇంధన భద్రత ప్రస్తుత అవసరమని ప్రధాని మోదీ అన్నారు. "ఇంధనం లేకుండా ఈ నూతన ప్రపంచంలో ముందుకు సాగడం కష్టంగా మారింది. మనకు భారీ మొత్తంలో ఇంధనం అవసరం. 2047 నాటికి 100 గిగావాట్ల అణు విద్యుత్‌ను లక్ష్యంగా నిర్దేశించుకున్నాం."పెట్రోల్, డీజిల్, ఎరువులను ఆయుధాలుగా వాడుతున్నారని ప్రధాని మోదీ అన్నారు. చమురు, గ్యాస్ పేరిట ప్రజలను భయపెడుతున్నారని ఆయన పేర్కొన్నారు. గత 12 ఏళ్లలో మనం ఎన్నో సంక్షోభాలను ఎదుర్కొన్నామని ప్రధాని మోదీ అన్నారు. కరోనావైరస్ కారణంగా అన్ని వ్యవస్థలు కుప్పకూలాయి. ఉక్రెయిన్ నుంచి పశ్చిమ ఆసియా వరకు... ప్రతిచోటా ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ప్రపంచవ్యాప్తంగా చాలా దేశాలు సంక్షోభంలో చిక్కుకున్నాయి. కానీ భారత్ సన్నాహాలు ఎంతగానో ఉపయోగపడ్డాయి. మనం మన బలాలపై నిలబడి ముందుకు సాగుతున్నాం. ఎర్రకోట ప్రాంగణం నుంచి ప్రధాని మోదీ, జెన్ జెడ్, జెన్ ఆల్ఫా తరాలకు ఒక ముఖ్యమైన కానుకను ప్రకటించారు. ఏడాదిలోగా కోటి మంది యువతకు ఏఐ నైపుణ్యాలలో శిక్షణ ఇస్తానని ఆయన తెలిపారు. విద్యార్థులకు ఉచిత కోచింగ్‌ను కూడా ఆయన ప్రకటించారు. "అభివృద్ధి చెందిన దేశంగా భారత్ సాగించే ప్రయాణంలో యువత పోషించాల్సిన పాత్ర చాలా పెద్దది. ఈ రోజు, ఎర్రకోట ప్రాంగణం నుంచి నేను దేశ యువతకు ఒక ప్రకటన చేయాలనుకుంటున్నాను. రాబోయే సంవత్సరంలో 10 మిలియన్ల యువతకు ఏఐ నైపుణ్యాల శిక్షణను అందించాలని సంకల్పించాము, తద్వారా మన దేశ యువత ఏఐ రంగంలో ప్రపంచానికి నాయకత్వం వహించే సామర్థ్యాన్ని కలిగి ఉంటారు," అని ఆయన అన్నారు. =

## 'ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే నక్సల్స్ అంటారా? ఎలా ముద్ర వేస్తారు?'

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో చేసిన 'డిమాగీ నక్సల్స్' వ్యాఖ్యలపై కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) తీవ్రంగా స్పందించింది. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న చదువుకున్న యువతను కేవలం తమ అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారనే కారణంతో 'నక్సల్స్'గా ముద్ర వేయడం సరికాదని సీజేపీ ముఖ్య అధికార ప్రతినిధి సౌరవ్ దాస్ అన్నారు. ప్రధాని వ్యాఖ్యలు అహంకారానికి, సమస్యలను పరిష్కరించడంలో అసమర్థతకు నిదర్శనమని విమర్శించారు. దేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా దిల్లీలోని ఎర్రకోట నుంచి ప్రధాని మోదీ ప్రసంగించారు. సాయుధ నక్సలిజం ముప్పు దాదాపు అంతమయ్యే దశకు చేరుకుందని చెప్పారు. అయితే దేశంలో హింస, అశాంతిని సృష్టించేందుకు అవకాశాల కోసం చూస్తున్న 'డిమాగీ నక్సల్స్' కూడా ఉన్నారని పేర్కొన్నారు. అలాంటి ఆలోచనా ధోరణి ఉన్నవారిని గుర్తించి, ఒంటరిగా చేయాల్సిన అవసరం ఉందన్నారు. యువతను ప్రధాన స్రవంతిలోకి తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఆ వ్యాఖ్యలపైనే సౌరవ్ దాస్ ఘాటుగా స్పందించారు. 'డిమాగీ నక్సల్స్ లేదా మరేదైనా పదజాలం పనిచేయదు ప్రధాని. చదువుకున్న యువతను ఇలా నక్సల్స్ అని ఎలా తేలిగ్గా ముద్ర వేస్తారు? మీ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారనే కారణంతోనే ఇలా అంటారా?' అని ప్రశ్నించారు. ఇది తీవ్ర అహంకారానికి, యువత సమస్యలను పరిష్కరించడంలో తీవ్ర అసమర్థతకు నిదర్శనమని వ్యాఖ్యానించారు. 'గంటలు మోగుతున్నాయి. మేల్కొలుపు మొదలైంది' అని సౌరవ్ దాస్ అన్నారు. దేశంలో యువత తమ హక్కులు, సమస్యలు, భవిష్యత్తు గురించి ప్రశ్నించడం ప్రారంభించిందని ఆయన వ్యాఖ్యల ద్వారా స్పష్టం చేశారు.

## 'వికసిత్ భారత్' వైపు అడుగులు..

-మొదటిపేజీ తరువాయి

పాటు తొలిసారిగా 'వందేమాతరం' ఆలాపనతో వేడుకలు ప్రారంభం కావడం ప్రధాన ఆకర్షణగా నిలిచింది.

### స్వదేశీ సాంకేతికత.. త్రివిధ దళాల వందనం

జెండా ఆవిష్కరణ అనంతరం కెప్టెన్ సోనియా చౌహాన్ నేతృత్వంలో త్రివర్ణ పతాకానికి త్రివిధ దళాలు వందనం సమర్పించాయి. పూర్తిగా స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన 105 ఎంఎం లైట్ గన్స్ నుంచి 21 తుపాకుల నినాదం మారుమోగింది. ఈ క్రమంలో ఆర్మీ బ్యాండ్ వందేమాతర గీతాన్ని ఆలపించగా, ఎంఐ-17 హెలికాప్టర్లు ఆకాశం నుంచి పూలవాన కురిపించాయి.

### జ్ఞానపథంలో వర్ణరంజిత దృశ్యం

ఎర్రకోట ప్రాంగణంలోని జ్ఞానపథ్‌లో సుమారు 2,500 మంది ఎన్సీసీ కెడెట్లు, 'మై భారత్' వలంటీర్లు ప్రత్యేక వరుసల్లో కూర్చొని ఆకాశం నుంచి చూస్తే స్పష్టంగా కనిపించేలా 'వందేమాతరం' ఆకృతిని ప్రదర్శించారు. 'వికసిత్ భారత్ 2047' దృక్పథాన్ని చాటిచెప్పేలా ఈ ప్రదర్శన సాగింది.

### ప్రజా భాగస్వామ్యం -- ప్రత్యేక ఏర్పాట్లు..

మహిళా పారిశ్రామికవేత్తలు, రైతులు, పారిశుధ్య కార్మికులు, శాస్త్రవేత్తలతో సహా దాదాపు 5,000 మంది ప్రత్యేక అతిథులు ఈ వేడుకలకు హాజరయ్యారు. అతిథుల బ్లాకులకు చిల్కా, పుష్కర్, పులర్ వంటి దేశంలోని ప్రముఖ సరస్సుల పేర్లు పెట్టారు. వేడుకలు ముగిసిన వెంటనే ఎన్సీసీ కెడెట్లు ఎర్రకోట పరిసరాల్లో 'స్వచ్ఛతా అభియాన్' నిర్వహించి పారిశుధ్య సందేశాన్ని చాటారు.

## జెన్-జీ, జెన్-ఆల్ఫా లేబుళ్లు పాశ్చాత్య ధోరణి

**అసోం :** నేటి యువతను 'జెన్-జీ' లేదా 'జెన్-ఆల్ఫా' అంటూ విదేశీ పదాలతో సంబోధించడంపై అసోం ముఖ్యమంత్రి డాక్టర్ హిమంత బిశ్వ శర్మ అసంతృప్తి వ్యక్తం చేశారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గౌహతి మాట్లాడిన ఆయన, ఇలాంటి వర్గీకరణలు యూరోపియన్ సంస్కృతి నుంచి వచ్చినవని తెలిపారు. మన సమాజంలో పిల్లలను ప్రేమగా 'కొడుకులు, కూతుళ్లు' అని పిలుచుకోవడమే మన భారతీయ సంస్కృతికి, గుర్తింపునకు నిజమైన ప్రతీక అని పేర్కొన్నారు. రాష్ట్రంలో యువత సంక్షేమం, వారి నైపుణ్యాలను మెరుగుపరచడం కోసం ఒక ప్రత్యేక 'యువజన అభివృద్ధి, సాధికారత శాఖ'ను త్వరలోనే అందుబాటులోకి తెస్తామని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వెల్లడించారు. మన యువత పాశ్చాత్య భావనల ప్రభావంలో పడకుండా, అసోం సొంత సంస్కృతి, గొప్ప చరిత్ర నుంచి ప్రేరణ పొందుతూ స్వయంసమృద్ధి కలిగిన రాష్ట్ర నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు.

ఈ ప్రసంగంలో సీఎం హిమంత బిశ్వ శర్మ మరికొన్ని సంచలన ప్రకటనలు కూడా చేశారు. రాష్ట్రంలో బాల్య వివాహాలను పూర్తిగా అరికట్టేందుకు నవంబర్ 1వ తేదీ నుంచి నెల రోజుల పాటు పోలీసులు ప్రత్యేక కార్యాచరణ చేపడతారని స్పష్టం చేశారు. అలాగే 2026 నుంచి 2031 మధ్య కాలంలో అసోం మౌలిక వసతుల రంగాన్ని భారీగా ఆధునికీకరించేందుకు రూ. 1.5 లక్షల కోట్ల నిధులను కేటాయించనున్నట్లు ప్రకటించారు. పాలనా సౌలభ్యం కోసం 8 కొత్త సబ్-డిస్ట్రిక్ట్‌ల ఏర్పాటుతో పాటు, ప్రభుత్వ ఉద్యోగి తన మొదటి భార్యకు న్యాయబద్ధంగా విడాకులు ఇవ్వకుండా వదిలేస్తే, అతని నెలవారీ జీతంలో 50 శాతం మొత్తాన్ని నేరుగా ఆ భార్యకే అందజేసేలా చట్టపరమైన నిబంధనలు తీసురానున్నట్లు వెల్లడించారు.

## శబరిమలలో చింగం మాస పూజల కలకల

**శబరిమల :** కేరళలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శబరిమల అయ్యప్ప స్వామి ఆలయం పవిత్ర 'చింగం' మాస పూజలు, మలయాళ నూతన సంవత్సరాదిని పురస్కరించుకుని నేటి సాయంత్రం 5 గంటలకు పునఃప్రారంభం కానుంది. ఆలయ ముఖ్య తంత్రి కందరారు బ్రహ్మదత్తన్ సమక్షంలో ప్రధాన పూజారి (మేల్‌శాంతి) ప్రసాద్ ఈడీ గర్భగుడి తలుపులను తెరిచి దీపారాధనతో ఉత్సవాలకు శ్రీకారం చుట్టనున్నారు.

### ముఖ్యమైన విశేషాలు:

దివ్య దర్శనం: మలయాళ నూతన సంవత్సర ఆరంభ దినమైన ఆగస్టు 17న ఉదయం 5 గంటల నుంచి భక్తులకు స్వామి వారి దివ్య దర్శనానికి అనుమతిస్తారు. పూజల వ్యవధి: ఆగస్టు 21వ తేదీ రాత్రి 10 గంటల వరకు ఈ ప్రత్యేక పూజలు కొనసాగుతాయి. అనంతరం ఆలయాన్ని తాత్కాలికంగా మూసివేస్తారు. ఓనం ఉత్సవాలు: తిరిగి ఓనం పండుగ వేడుకల సందర్భంగా ఆగస్టు 24న శబరిమల ఆలయ ద్వారాలను మళ్లీ తెరుస్తామని ట్రావెన్‌కోర్ దేవస్థానం బోర్డు ప్రకటించింది.

### భక్తులకు విస్తృత ఏర్పాట్లు:

పుణ్యక్షేత్రానికి తరలివచ్చే అయ్యప్ప భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ట్రావెన్‌కోర్ దేవస్థానం బోర్డు, కేరళ ఆర్టీసీ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు పూర్తి చేశారు. రవాణా సౌకర్యం: నిలక్కల్ నుంచి పంబ బేస్ క్యాంప్‌కు భక్తులను చేరవేసేందుకు వీలుగా కేరళ ఆర్టీసీ 24 గంటల పాటు నిరంతర షటిల్ బస్సు సేవలను అందుబాటులో ఉంచింది. వర్చువల్ క్యూ: యాత్రకు వచ్చే భక్తులు ఇబ్బందులు పడకుండా ముందుగానే 'శబరిమల ఆన్‌లైన్ పోర్టల్' ద్వారా వర్చువల్ క్యూ స్లాట్లను బుక్ చేసుకోవాలని అధికారులు సూచించారు.

## 'విశ్వగురు' లక్ష్యానికి శత్రు శక్తుల విఘాతం



**నాగ్‌పూర్ :** భారత్‌ను ప్రపంచానికి దిశానిర్దేశం చేసే 'విశ్వగురు'గా నిలిపేందుకు దేశమంతా శ్రమిస్తుంటే, ఆ మహా లక్ష్యానికి విఘాతం కలిగించేందుకు కొన్ని శక్తులు కుట్రపూరితంగా పనిచేస్తున్నాయని ఆర్ఎస్ఎస్ (=ూా) సరసంఘచాలక్ మోహన్ భగవత్ ఆందోళన వ్యక్తం చేశారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నాగ్‌పూర్‌లోని ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం ఆయన ప్రసంగించారు. 1857 నుంచి దాదాపు 90 ఏళ్ల పాటు అనేక మంది వీరులు చేసిన అపార త్యాగాల ఫలితంగానే మనకు స్వేచ్ఛ లభించిందని మోహన్ భగవత్ గుర్తుచేశారు. "స్వాతంత్ర్యం సాధించడం ఎంత ముఖ్యమో, దానిని నిలబెట్టుకోవడం కూడా అంతే ముఖ్యం. ఎన్ని సవాళ్లు ఎదురైనా దేశ ప్రాథమిక సిద్ధాంతాలను వీడకుండా ముందుకు సాగాలి" అని ఆయన స్పష్టం చేశారు.

### మువ్వన్నెల సందేశం - మహోన్నత ఆదర్శం

కాషాయం: కార్యాచరణ, సత్జ్ఞానం మరియు త్యాగానికి ప్రతీక.

తెలుపు: ఆంతరంగిక స్వచ్ఛత, సమాజంలో క్రమశిక్షణకు నిదర్శనం.

ఆకుపచ్చ: నిరంతర అభివృద్ధి, సంపద మరియు సమృద్ధికి చిహ్నం.

### భిన్నత్వంలో ఐక్యతే భారత్ బలం

దేశంలో ప్రజల మధ్య భిన్నాభిప్రాయాలు ఉండటం సహజమని, ఆ వైవిధ్యమే మన సమగ్రతకు నిదర్శనమని భగవత్ అన్నారు. జాతీయ జెండాలోని అశోక చక్రంలోని ఆకులన్నీ ఒకే కేంద్ర బిందువు నుంచి ఉద్భవించినట్లే, విభిన్న ఆలోచనలు ఉన్నా భారతీయులంతా ఒకే ధర్మం, క్రమశిక్షణ పరిధిలో కలిసికట్టుగా ఉంటారని వివరించారు. భారత్ సంతోషకరమైన, సంపన్నమైన, సురక్షితమైన దేశంగా రూపుదిద్దుకొని మానవాళి శ్రేయస్సుకు దోహదపడాలని, ఆ దిశగా ప్రతి పౌరుడు కృషి చేయాలని ఆయన ఆకాంక్షించారు.

నవగీతం
తెలుగు దినపత్రిక

ఆదివారం
16 ఆగస్టు 2026

# తెలంగాణ ప్రభుత్వ ఒత్తిడితోనే.. 'కులగణన'

-మొదటిపేజీ తరువాయి

సృష్టించింది. బీసీలకు రాజకీయాలు, విద్య, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లులను శాసనసభలో ఆమోదించి కేంద్రానికి పంపించాం. చివరగా దేశంలో 1931లో బ్రిటిష్ పాలనలో కులగణన జరిగింది'అని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి వెల్లడించారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శనివారం ఆయన గోల్కొండ కోటపై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి రాష్ట్ర ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. అంతకుముందు ఆయన పరేడ్ మైదానంలో అమరవీరుల స్థూపాన్ని సందర్శించి నివాళులర్పించారు. సీఎం ప్రసంగంలోని ముఖ్యాంశాలు ఆయన మాటల్లోనే..



### ఇక ఆన్‌లైన్‌లో ప్రజావాణి..

ఆన్‌లైన్ ప్రజావాణి పోర్టల్ ప్రారంభించి త్వరలోనే ఇక ఆన్‌లైన్‌లో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తాం. రాష్ట్రంలో ఏ మూల నుంచి అయినా అర్జీలను నమోదు చేసుకునే అవకాశం కల్పిస్తాం. వాటి పరిష్కార పురోగతిని ప్రత్యేక డ్యాష్‌బోర్డు ద్వారా నిరంతర పర్యవేక్షిస్తాం. ఈనెల 17 నుంచి మండల స్థాయిలో ప్రజావాణి కార్యక్రమాన్ని అన్ని ఎంపీడీవో కార్యాలయాల్లో ప్రారంభిస్తున్నాం. ప్రభుత్వ ఉద్యోగులు, అవుట్ సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగులకు మొదటి తారీఖున జీతాలు చెల్లిస్తున్నాం. ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు హెల్త్ స్కీమ్ అమల్లోకి తెచ్చాం. టీ--ఫైబర్ ద్వారా భారత్ నెట్ రెండో దశలో 8,895 గ్రామపంచాయతీలకు డిజిటల్ కనెక్టివిటీ విస్తరించాం.

### మూసీ బాధితులకు నష్టం కలిగించం...

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల సంక్షేమానికి మొత్తం వ్యయంలో 12.4 శాతం కేటాయించాం. కనీస వేతనాలను సవరించి 1.11 కోట్ల మంది కార్మికులకు ప్రయోజనం కల్పించాం. గిగ్ కార్మికులకు చట్టబద్ధ గుర్తింపు కల్పించాం. సినీ కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తాం. వృద్ధ తల్లిదండ్రుల సంరక్షణకు ప్రత్యేక చట్టాన్ని తీసుకొచ్చాం. ఉన్నత విద్యాసంస్థల్లో విద్యార్థులపై వివక్షను అరికట్టేందుకు రోహిత్ వేముల తెలంగాణ చట్టానికి రూపకల్పన చేస్తున్నాం. 55 కి.మీ. పరిధిలో మూసీ పునరుజ్జీవనంలో భాగంగా 39 కొత్త ఎస్టీపీల నిర్మాణంతోపాటు 2.5 టీఎంసీల గోదావరి నీళ్లను మూసీకి తరలించే ప్రణాళికను తీసుకెళ్తున్నాం. మూసీ పరీవాహకంలో నివాసితులకు ఎలాంటి కష్టం, నష్టం కలిగించం. మీ నష్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం భర్తీ చేస్తుంది.

### ఫ్యూచర్ సిటీ రైతులకు పరిహారం

రాష్ట్రాన్ని 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. దేశ జీడీపీలో రాష్ట్రవాటాను 10 శాతానికి పెంచే దిశగా ముందుకు సాగుతున్నాం. భారత్ ఫ్యూచర్ సిటీని దేశంలో తొలి నెట్--జీరో స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దుతున్నాం. 30వేల ఎకరాల్లో భారత్ ఫ్యూచర్ సిటీ నిర్మాణానికి భూములిచ్చిన ఇబ్రహీంపట్నం, మహేశ్వరం నియోజకవర్గాల రైతులకు నష్టపరిహారం ఇచ్చి ఆదుకుంటాం. కృష్ణా, గోదావరి జలాల్లో న్యాయమైన రాష్ట్ర వాటా సాధించే విషయంలో రాజీ లేదు. అటు తుమ్మడిహెట్టి నుంచి ఇటు పాలమూరు వరకు పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేస్తాం. టీజీ--ఐపాస్‌తో రూ.1.29 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించాం. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్--2025లో రూ.5.75 లక్షల కోట్ల పెట్టుబడులకు ఎంవోయూలు కుదిరాయి. నెక్స్ట్--జెన్ లైఫ్ సైన్సెస్ పాలసీ--2026తో తెలంగాణను ప్రపంచంలోని అగ్రశ్రేణి లైఫ్ సైన్సెస్ క్లస్టర్లలో నిలబెట్టేలా దిశా నిర్దేశం చేసుకున్నాం.

### కేపీహెచ్‌బీలో ఇందిరమ్మ టవర్స్..

తొలి దశలో 4.50 లక్షలు, రెండో విడతలో 2.50 లక్షల ఇందిమ్మ ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టాం. క్యూర్ పరిధిలో లక్ష ఇందిరమ్మ ఇళ్లను నిర్మిస్తున్నాం. అధికారం చేపట్టిన 32 నెలల్లో దెబ్బతిన్న వ్యవస్థలను ఒక్కొక్కటిగా గాడిలో పెట్టాం. కొత్తగా 2.25 లక్షల మందికి పింఛన్లు అందిస్తున్నాం. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీ--ప్రైమరీ విద్య ప్రారంభించాం. ప్రభుత్వ శాఖల్లో 72 వేల ఉద్యోగ నియామకాలను పూర్తి చేశాం. ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.10 లక్షలకు పెంచాం. వరంగల్‌లో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రితో పాటు సనత్‌నగర్, అల్వాల్, ఎల్బీనగర్‌లో మూడు టిమ్స్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులను సిద్ధం చేస్తున్నాం. దక్షిణ భారత దేశంలో తొలి రోబోటిక్ కిడ్నీ మార్పిడి నిర్వహించిన తొలి ప్రభుత్వ ఆస్పత్రికి నిమ్స్ చరిత్ర సృష్టించింది. డ్రగ్స్, ఆహార కల్తీని ఎదుర్కొనేందుకు టీజీ సేఫ్ వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నాం. ప్రత్యేక లీగల్, ల్యాబొరేటరీ, ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగాల సమన్వయంతో విస్తృత తనిఖీలు చేసి కల్తీ నియంత్రణకు కఠిన చర్యలు తీసుకుంటాం. ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, ప్రమాదాల నివారణకి టీజీ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ అండ్ రోడ్ సేఫ్టీ బ్యూరో ఏర్పాటు చేసుకున్నాం.

# రేవంత్ మార్క్ సింగిల్ హ్యాండ్ ఫైట్

**హైదరాబాద్ :** తెలంగాణ రాజకీయాల్లో అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ మధ్య జరుగుతున్న పొలిటికల్ వార్ రోజురోజుకూ ఉద్రిక్తంగా మారుతోంది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ , మాజీ మంత్రి హరీష్ రావు నేతృత్వంలో ప్రతిపక్షం ప్రభుత్వంపై దాడిని పీక్స్‌కు తీసుకెళ్లింది. టెస్సరాక్ట్ భూ కేటాయింపుల వివాదం, మూసీ ప్రక్షాళన వ్యయం, సీఎం రేవంత్ రెడ్డి సోదరుల ప్రమేయం, లగచర్ల ఘటన, హైడ్రా కూల్చివేతలు తదితర అంశాలను ఆసరాగా చేసుకుని ప్రతిపక్షం రోజుకో ప్రెస్‌మీట్, సోషల్ మీడియా క్యాంపెయిన్లతో హోరెత్తిస్తోంది. అయితే, ఈ స్థాయి పొలిటికల్ అటాక్‌ను ఎదుర్కొని, ప్రభుత్వ ఇమేజ్‌ను కాపాడుకోవడంలో కాంగ్రెస్ పార్టీ వైపు స్పష్టమైన కమ్యూనికేషన్ గ్యాప్ కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. బీఆర్ఎస్ నేతలు గుప్పించే పొలిటికల్ ఆరోపణలను తిప్పికొట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం తరఫున ప్రధానంగా పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఒక్కరే మీడియా ముందుకు వస్తున్నారు. అయితే, శ్రీధర్ బాబు శైలి అత్యంత విద్యావంతమైనది, సాంకేతికాంశాల చుట్టూ తిరిగేది. ఆయన పాలసీ రూల్స్, చట్టపరమైన నిబంధనలను కూలంకషంగా వివరించినప్పటికీ.. బీఆర్ఎస్ నేతలు చేస్తున్న అగ్రెసివ్ , మాస్ పొలిటికల్ అటాక్‌ను కౌంటర్ చేయడానికి ఆ వివరణలు సరిపోవడం లేదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. పొలిటికల్ ఆరోపణలకు సమాధానం పొలిటికల్ లాంగ్వేజ్‌లోనే ఉండాలి తప్ప, కేవలం టెక్నికల్ డిఫెన్స్ ఇవ్వడం వల్ల ప్రతిపక్షాలు సృష్టించే నెరేటివ్ జనాల్లోకి బలంగా వెళ్లే ప్రమాదం ఉందనేది క్యాడర్ భావన. రేవంత్ కేబినెట్‌లో బలమైన వాగ్ధాటి, ప్రతిపక్షాలను ఉతికిఆరేయగల సీనియర్ నేతలు, మంత్రులు ఉన్నప్పటికీ.. ప్రతిపక్ష దాడిని ఎదుర్కొనే విషయంలో వారు మౌనం దాల్చడం గమనార్హం. గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు తీవ్రస్థాయిలో విరుచుకుపడిన పలువురు కీలక నేతలు, ప్రస్తుతం తమ తమ శాఖలకే పరిమితమవుతున్నారు తప్ప, ప్రభుత్వంపై వస్తున్న ఆరోపణలను తిప్పికొట్టే బాధ్యతను తమ భుజాన వేసుకోవడం లేదు. దీని వెనుక పార్టీలోని అంతర్గత విభేదాలు, సమన్వయ లోపం ఉందా? లేక సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా రంగంలోకి దిగే వరకు వేచి చూసే ధోరణి ఉందా? అనేది కాంగ్రెస్ వర్గాల్లోనే చర్చనీయాంశంగా మారింది. నేటి రాజకీయాల్లో సోషల్ మీడియానే ప్రధాన ఆయుధం. కేటీఆర్, హరీష్ రావు ప్రతి ఆరోపణను ఎక్స్ , యూట్యూబ్, ఇన్స్టాగ్రామ్‌లలో ప విపరీతంగా ప్రచారం చేస్తున్నారు. బిఆర్ఎస్ సోషల్ మీడియా వింగ్ అత్యంత సమర్థవంతంగా ప్రతికూల వాతావరణాన్ని సృష్టించేందుకు ప్రయత్నిస్తుంటే.. కాంగ్రెస్ సోషల్ మీడియా వింగ్ మాత్రం దానికి తగిన స్థాయిలో, అంతే వేగంగా డిఫెన్స్ లేదా కౌంటర్ అటాక్ చేయలేకపోతోంది. సాంకేతిక ఆధారాలతో కౌంటర్ వీడియోలు వదలడంలో కాంగ్రెస్ తీవ్రంగా వెనుకబడి పోయింది ప్రభుత్వంపై ఆరోపణలు వచ్చిన ప్రతిసారీ సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా బహిరంగ సభల్లో లేదా ప్రత్యేకంగా నిర్వహించే సమావేశాల్లో తీవ్రస్థాయిలో విరుచుకుపడుతున్నారు. అయితే, ఒక ముఖ్యమంత్రి ప్రతి చిన్న ఆరోపణకూ సమాధానం చెప్పుకుంటూపోవడం రాజకీయంగా సరైన వ్యూహం కాదనేది పొలిటికల్ ఎక్స్‌పర్ట్స్ మాట. సీఎంకు మద్దతుగా ద్వితీయామ్నాయ నాయకత్వం , అధికారిక ప్రతినిధులు, మంత్రులు రంగంలోకి దిగి రోజువారీ దాడులను తిప్పికొట్టాలి. కానీ, కాంగ్రెస్‌లో సీఎం ఒక్కరే మాట్లాడటం, మిగిలిన వారంతా ప్రేక్షక పాత్ర పోషించడం వల్ల కేటీఆర్, హరీష్ రావుల దాడి మరింత పదునెక్కుతోంది. ప్రతిపక్షం చేసే దాడిని తక్కువగా అంచనా వేయడం అధికార పార్టీకి ఎప్పుడూ ప్రమాదకరమే. కేవలం దుద్దిళ్ల శ్రీధర్ బాబు సాంకేతిక వివరణలతో సరిపెట్టకుండా.. అగ్రెసివ్ పొలిటికల్ వాయిస్ ఉన్న నేతలతో ఒక 'కమ్యూనికేషన్ వార్ రూమ్'ను కాంగ్రెస్ వెంటనే ఏర్పాటు చేయాల్సి ఉంది. కేటీఆర్, హరీష్ రావుల మైండ్ గేమ్‌కు చెక్ పెట్టాలంటే.. కాంగ్రెస్ తన కమ్యూనికేషన్ గ్యాప్‌ను భర్తీ చేసుకుని, కలెక్టివ్ అటాక్ మోడ్‌లోకి రావడం తక్షణ అవసరమని ఎక్కువ మంది భావిస్తున్నారు.






# రేవంత్ ముందు కాంగ్రెస్ ఎమ్మెల్యే

**హైదరాబాద్ :** రాజకీయాలలో గతంలో ఈ స్థాయిలో సంచలన పరిణామాలు జరిగేవి కావు. కానీ ఇటీవల కాలంలో పెరిగిపోతున్నాయి. ముఖ్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని లక్ష్యంగా చేసుకొని గులాబీ పార్టీ నేతలు తీవ్రస్థాయిలో విమర్శలు చేస్తున్నారు. చివరికి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు కూడా రేవంత్ నాయకత్వాన్ని తప్పుపడుతున్నారు. ఇక ఒక ఎమ్మెల్యే అయితే మరింత ముందడుగు వేసి రేవంత్ ముందే.. అనకూడని మాట అనేశాడు. ఇది ప్రమాదవశాత్తు జరిగిందా.. తొందరపాటు వల్ల జరిగిందా అనే విషయాన్ని పక్కన పెడితే.. జరగాల్సిన నష్టం జరిగిపోయింది. సావిత్రిబాయి పూలే దంపతుల విగ్రహాలను శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి బీసీ సంఘాల ప్రతినిధులను ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురించి మాట్లాడుతూ.. ఒకసారిగా సీఎం కేసీఆర్ అని సంబోధించారు. దీంతో అక్కడ వాతావరణం మారిపోయింది. ఆ తర్వాత తన తప్పు తెలుసుకుని దానం నాగేందర్ సీఎం రేవంత్ రెడ్డి అని పేర్కొన్నారు. దానం నాగేందర్ చేసిన వ్యాఖ్యలకు సంబంధించిన వీడియోను గులాబీ పార్టీ నేతలు విస్తృతంగా సర్కులేట్ చేస్తున్నారు. గతంలో కూడా రేవంత్ రెడ్డిని ఓ కార్యక్రమానికి నిర్వాహకులు ఆహ్వానించారు. ఆ సమయంలో వేదిక ముందు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి అనబోయి సీఎం కేసీఆర్ అని పేర్కొన్నారు. ఆ తర్వాత అల్లు అర్జున్ కూడా ఓ కార్యక్రమంలో సీఎం పేరును తప్పుగా పలికారు. ఇలా అనేక సందర్భాలలో రేవంత్ రెడ్డి పేరును నిర్వాహకులు మర్చిపోయారు. చివరికి కాంగ్రెస్ నాయకులు కూడా రేవంత్ రెడ్డి పేరుకు బదులుగా కేసీఆర్ పేరు పలికారు. దీంతో ఇది గులాబీ పార్టీ నేతలకు ఆయుధంగా మారింది. రేవంత్ రెడ్డి పేరు సీఎంగా ఎవరూ గుర్తుంచుకోవడంలేదని.. కెసిఆర్ తెలంగాణ ప్రజల్లో.. తెలంగాణ నాయకుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిందని గులాబీ పార్టీ నేతలు కవరింగ్ ఇచ్చుకోవడం మొదలుపెట్టారు. ఏదైనా సభ జరిగినప్పుడు.. సమావేశం నిర్వహిస్తున్నప్పుడు నిర్వాహకుల్లో ఒక రకమైన ఒత్తిడి ఉంటుంది. వారిలో తెలియని ఉద్వేగం ఉంటుంది. అప్పుడు వారు మాట్లాడుతున్నప్పుడు తప్పులు దొర్లుతుంటాయి. కాకపోతే నేటి సోషల్ మీడియా కాలంలో ఇటువంటి వాటికే ఆదరణ ఉంటుంది కాబట్టి.. పైగా ప్రత్యర్థి పార్టీలు ఎప్పుడు తప్పు జరుగుతుందా అని ఎదురుచూస్తాయి కాబట్టి.. ఇటువంటి వ్యవహారాలు మీడియాలో విస్తృతంగా సర్కులేట్ అవుతుంటాయి. ఇటువంటి వీడియోలను సోషల్ మీడియాలో ప్రచారం చేయడానికి ప్రత్యేకంగా ఒక బ్యాచ్ ఉంటుందని విషయాన్ని ప్రముఖంగా చెప్పాల్సిన అవసరం లేదు.. అయితే ఇక్కడ దాన నాగేందర్ రేవంత్ పేరు మర్చిపోయినంత మాత్రాన.. కెసిఆర్ పేరు ప్రస్తావించినతమాత్రాన. రేవంత్ రెడ్డి మాజీ ముఖ్యమంత్రి కాలేరు.. కెసిఆర్ ముఖ్యమంత్రి అవ్వలేరు. ఈ విషయం తెలిసినప్పటికీ.. కొంతమందికి ప్రచార పిచ్చి ఉంటుంది.. వ్యక్తి పూజ ఉంటుంది కాబట్టి.. హడావిడి చేస్తుంటారు. అంతే అంతకుమించి ఏమీ లేదు.



## అర్హులందరికీ రేషన్ కార్డులు.. నిరంతర ప్రక్రియ

-మొదటిపేజీ తరువాయి

దేశంలో మరే ఇతర రాష్ట్రంలో లేని విధంగా ప్రతి వ్యక్తికి 6 కిలోల చొప్పున సన్న బియ్యాన్ని ఉచితంగా అందిస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, స్మార్ట్ రేషన్ కార్డు కేవలం ఆహార భద్రతకే కాకుండా, అది ఒక కుటుంబానికి ప్రభుత్వం కల్పించే గౌరవం, గుర్తింపు అని పేర్కొన్నారు. ఇతర రాష్ట్రాల్లో లేని ఎన్నో సంక్షేమ పథకాలను తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తోందని, అందులో భాగంగానే ప్రతి నియోజకవర్గానికి 3,000 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తున్నామని తెలిపారు. కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారి అర్హతలను పరిశీలించి, త్వరలోనే వారికి కూడా కార్డులు జారీ చేస్తామని మంత్రి ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

## 22ఏ పేరుతో భారీ దోపిడీ జరుగుతోంది

**హైదరాబాద్ :** తెలంగాణలో నిషేధిత భూముల జాబితా (22ఏ) ముసుగులో భారీ దోపిడీ సాగుతోందని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ఆరోపించారు. నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలనల మధ్య ఎలాంటి తేడా లేదని మండిపడ్డారు. రాష్ట్రంలో ఉన్న 2.77 కోట్ల ఎకరాల్లో ఏకంగా 95 లక్షల ఎకరాలను 22ఏ నిషేధిత జాబితాలో ఎలా చేరుస్తారని బండి సంజయ్ నిలదీశారు. ప్రజలు కష్టపడి కొనుక్కున్న స్థలాలు, పరిశ్రమలకు కేటాయించిన భూములు, ప్రభుత్వమే వేలం వేసిన భూములను కూడా ఈ జాబితాలో చేర్చి వేధిస్తున్నారని విమర్శించారు. విద్యాసంస్థల ఫీజు రీయింబర్స్ మెంట్ పాత బకాయిలను ఇంకా చెల్లించకుండా, వచ్చే విద్యా సంవత్సరం నుంచి అడ్వాన్స్ ఇస్తామనడం విడ్డూరంగా ఉందన్నారు. జెన్–జీ యువతకు స్థానం కల్పిస్తామనే కాంగ్రెస్ మాటలు నిజమైతే... వెంటనే యువకులకు మంత్రి పదవులు, ఎమ్మెల్సీ సీట్లు కేటాయించాలని సవాల్ విసిరారు.

## గోదావరి పుష్కరాలకు 1000 కోట్లు

**హైదరాబాద్ :** 2027లో జరగనున్న గోదావరి పుష్కరాలను అత్యంత వైభవంగా, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిర్వహించేందుకు తెలంగాణ ప్రభుత్వం ఇప్పటి నుంచే సన్నాహాలు ప్రారంభించింది. ఈ పుష్కరాల పనుల కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.1000 కోట్లు కేటాయించినట్లు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. సెప్టెంబర్ మొదటి వారంలోనే పనులు ప్రారంభించి, ఆగస్టు నెలాఖరు నాటికి టెండర్ల ప్రక్రియ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో 'గోదావరి పుష్కరాలు–2027'పై ఏర్పాటు చేసిన కేబినెట్ సబ్ కమిటీ సమావేశానికి మంత్రి శ్రీధర్ బాబు అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో మంత్రులు కొండా సురేఖ, తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వివేక్ వెంకటస్వామి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌తో పాటు ప్రభుత్వ సలహాదారు పి. సుదర్శన్ రెడ్డి పాల్గొన్నారు. పుష్కరాల ఏర్పాట్లపై శాఖల వారీగా జరుగుతున్న పురోగతిని కమిటీ సభ్యులు సమీక్షించి, అధికారులకు కీలక సూచనలు చేశారు. భక్తుల రద్దీ అత్యధికంగా ఉండే 'టైర్–1' ప్రాంతాలకు ప్రత్యేకంగా అధికారులను నియమించాలని మంత్రి శ్రీధర్ బాబు ఆదేశించారు. కీలక ప్రాంతాల్లో ప్రత్యేక కమాండ్ కంట్రోల్ సెంటర్లను ఏర్పాటు చేయాలని సూచించారు. పనుల నాణ్యతలో ఎలాంటి రాజీ పడొద్దని, నిర్దేశిత గడువులోగా పనులు పూర్తి చేసేలా సీనియర్ అధికారులు బాధ్యత తీసుకోవాలని స్పష్టం చేశారు. పనుల పురోగతిని ఎప్పటికప్పుడు తెలుసుకునేందుకు దేవాదాయ శాఖ ప్రత్యేక డాష్‌బోర్డ్ ఏర్పాటు చేయాలని సూచించారు. పుష్కరాలకు వచ్చే భక్తులకు రవాణా పరంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా రహదారుల అనుసంధానంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ఎక్కడైనా సమస్యలు ఉంటే వెంటనే గుర్తించి, స్థానిక నిధులతో పనులు పూర్తి చేయాలన్నారు. పుష్కరాల ఏర్పాట్లలో స్థానిక ప్రజాప్రతినిధులు, కలెక్టర్లు, ఎస్పీలు, ఇతర జిల్లా అధికారులు, పండితులను భాగస్వాములను చేయాలని సూచించారు. భక్తులకు సేవ చేసేందుకు ఆసక్తి ఉన్న స్వచ్ఛంద, ప్రైవేట్ సంస్థలను ముందుగానే గుర్తించాలన్నారు. పనుల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని మంత్రి శ్రీధర్ బాబు హెచ్చరించారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తేనే పుష్కరాలు విజయవంతం అవుతాయని ఆయన పేర్కొన్నారు.

## తెలంగాణలో 'ఫోటో వార్'..

## 'ఎక్స్' వేదికగా కాంగ్రెస్, బీఆర్ఎస్ ఫైట్!

**హైదరాబాద్ :** తెలంగాణలో రాజకీయాలు మరింత వేడెక్కాయి. అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీల మధ్య విమర్శల పర్వం ఇప్పుడు సోషల్ మీడియాలో "ఫోటో వార్" రూపం తీసుకుంది. 'ఎక్స్' వేదికగా ఇరు పార్టీల అధికారిక ఖాతాల నుంచే ఎడిట్ చేసిన ఫొటోలతో ఒకరిపై ఒకరు తీవ్రస్థాయిలో దాడి చేసుకుంటుండటం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఈ ఫోటోల యుద్ధానికి తెలంగాణ బీజేపీ పెట్టిన ఓ సోషల్ మీడియా పోస్ట్ కారణమైంది. "వన్ టీమ్, వన్ మిషన్ – వికసిత్ తెలంగాణ" అనే క్యాప్షన్‌తో బండి సంజయ్, కిషన్ రెడ్డి, ఈటల రాజేందర్ వంటి నేతల గ్రూప్ ఫోటోను బీజేపీ పోస్ట్ చేసింది. దీనిపై వెంటనే స్పందించిన బీఆర్ఎస్ సోషల్ మీడియా విభాగం.. ఆ ఫోటోలో సీఎం రేవంత్ రెడ్డిని చేర్చి "అసలు వ్యక్తిని మర్చిపోయారేంటి?" అంటూ వ్యంగ్యంగా పోస్ట్ చేసింది. రేవంత్ రెడ్డి, బీజేపీ ఒక్కటేనని చెప్పే ప్రయత్నం చేసింది. బీఆర్ఎస్ పోస్ట్‌పై తీవ్రంగా స్పందించిన కాంగ్రెస్ పార్టీ, అంతకుమించిన దూకుడుతో బదులిచ్చింది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, బీజేపీ నేత బండి సంజయ్ కాళ్లపై పడినట్లుగా మార్ఫింగ్ చేసిన ఫోటోను తమ అధికారిక ఖాతాలలో పోస్ట్ చేసి ఎదురుదాడికి దిగింది. ఈ మార్ఫింగ్ ఫొటోల వివాదం ఇక్కడితో ఆగలేదు. మూసీ ప్రక్షాళన, రీజినల్ రింగ్ రోడ్డు వంటి అంశాలపై కేటీఆర్, హరీశ్‌రావు వ్యంగ్య పోస్టులు పెడుతుండగా, కాంగ్రెస్ పార్టీ కేసీఆర్ ఫామ్‌హౌస్ పాలన, కాళేశ్వరం ప్రాజెక్టు వైఫల్యాలను ఎత్తిచూపుతూ కౌంటర్లు ఇస్తోంది. గతంలో కాంగ్రెస్ నిర్వహించిన ఆన్‌లైన్ పోల్‌ను బీఆర్ఎస్ నకిలీ ఖాతాలతో హైజాక్ చేసిందని కాంగ్రెస్ ఆరోపిస్తుండగా, ఆ పోల్ ఫలితాలే ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని బీఆర్ఎస్ ట్రోల్ చేస్తోంది. ప్రభుత్వ హామీల అమలులో వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికే డిజిటల్ మాధ్యమాలను వాడుకుంటున్నామని బీఆర్ఎస్ వర్గాలు చెబుతున్నాయి. మరోవైపు, బీఆర్ఎస్ మైండ్‌గేమ్‌ను తిప్పికొట్టడానికే తాము కూడా గట్టిగా బదులివ్వాల్సి వస్తోందని కాంగ్రెస్ వర్గాలు అంటున్నాయి. ప్రధాన పార్టీల అధికారిక సోషల్ మీడియా ఖాతాల నుంచే ఈ స్థాయిలో మార్ఫింగ్ దాడులు జరగడం చూసి నెటిజన్లు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. రానున్న రోజుల్లో ఈ సోషల్ మీడియా వార్ మరింత ముదిరే సూచనలు కనిపిస్తున్నాయి.

## 17న టిమ్స్ ప్రారంభం

**హైదరాబాద్ :** నగర ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే లక్ష్యంతో నిర్మించిన సనత్‌నగర్‌లోని మర్రి చెన్నారెడ్డి తెలంగాణ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎంసీఆర్ టిమ్స్) ఆసుపత్రి ప్రజలకు అందుబాటులోకి రానుంది. ఈ నెల 17వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని అధికారికంగా ప్రారంభించనున్నారు. ఇందుకోసం అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ప్రభుత్వ ఛాతీ ఆసుపత్రి ప్రాంగణంలో 22.6 ఎకరాల విస్తీర్ణంలో రూ.1,070 కోట్ల భారీ బడ్జెట్‌తో దీన్ని నిర్మించారు. మొత్తం 1082 పడకల సామర్థ్యంతో నిర్మిస్తున్న ఈ ఆసుపత్రిలో తొలిదశలో 582 పడకలతో సేవలను ప్రారంభించనున్నారు. మిగిలిన 500 పడకలు ఈ ఏడాది అక్టోబర్ నాటికి అందుబాటులోకి వస్తాయని అధికారులు తెలిపారు. ఇప్పటికే మే నెల నుంచి ఓపీ విభాగంలో ట్రయల్ రన్ నిర్వహిస్తుండగా, రోజూ 200 నుంచి 250 మంది వరకు రోగులు చికిత్స పొందుతున్నారు. ఈ ఆసుపత్రి ప్రధానంగా నాలుగు కీలక విభాగాలకు కేంద్రంగా నిలవనుంది. కార్డియాక్ (గుండె సంబంధిత), నెఫ్రాలజీ–యూరాలజీ (మూత్రపిండాల సంబంధిత), అవయవ మార్పిడి, ట్రామా విభాగాల్లో ప్రత్యేక వైద్య సేవలు అందించనున్నారు. వీటికి అనుబంధంగా మరో 37 విభాగాలు పనిచేస్తాయి. ఈ ఆస్పత్రికి నిమ్స్ తరహాలోనే స్వయంప్రతిపత్తి హోదా కల్పించారు. దీంతో నిధులను సొంతంగా సమకూర్చుకోవాల్సి ఉంటుంది. అయితే, తొలి ఐదారేళ్ల పాటు ప్రభుత్వం గ్రాంట్ల రూపంలో ఆర్థిక సహాయం అందిస్తుంది. వాస్తవానికి, గత ఏడాది డిసెంబర్‌లో, ఆ తర్వాత ఉగాదికి ఈ ఆసుపత్రిని ప్రారంభించాలని భావించినా, పనులు పూర్తికాకపోవడంతో వాయిదా పడుతూ వచ్చింది. ఎట్టకేలకు అన్ని పనులు పూర్తికావడంతో ప్రభుత్వం దీనిని ప్రారంభించేందుకు సిద్ధమైంది.

నవగీతం
తెలుగు దినపత్రిక
ఆదివారం
16 ఆగస్టు 2026

## సంపాదకీయం

# చైనా, పాకిస్తాన్, అమెరికాకు ఇచ్చి పడేసిన మోడీ

ఢిల్లీలోని ఎర్రకోట.. 150 సంవత్సరాల వందేమాతర గీతం.. వేలాదిమంది యువకులు.. విశిష్ట అతిథులు.. సర్వసత్తాక సైన్యం.. ఇందరి మధ్యలో నరేంద్ర మోడీ.. దగదగ మెరిసిపోతున్న ఎర్రకోట మీద.. మువ్వన్నెల జెండాను ఎగరవేశారు. జాతీయ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు చెప్పారు. జాతీయ జెండాను ఎగరవేసిన అనంతరం.. అంతకంటే ముందు వందేమాతరం గీతాన్ని ఆలపించడం.. ఈ క్రతువులు ముగిసిన తర్వాత నరేంద్ర మోడీ తన అసలు సిసలైన ప్రసంగాన్ని మొదలుపెట్టారు. జాతీయ జెండాను ఎగరవేసిన అనంతరం.. అంతకంటే ముందు వందేమాతరం గీతాన్ని ఆలపించడం.. ఈ క్రతువులు ముగిసిన తర్వాత నరేంద్ర మోడీ తన అసలు సిసలైన ప్రసంగాన్ని మొదలుపెట్టారు. ఒక ముక్కలో చెప్పాలంటే ఇటీవల కాలంలో నరేంద్ర మోడీ ఇంత ఉద్వేగంగా ఎన్నడు మాట్లాడలేదు. దాదాపు ఆయన ప్రసంగం గంట పాటు సాగింది.. స్వాతంత్ర్య సమరయోధులను కొనియాడుతూ.. దేశం సాగించిన అభివృద్ధిని చెబుతూ.. సాధించాల్సిన లక్ష్యాల గురించి వివరిస్తూ.. ఎదురవుతున్న ఇబ్బందుల గురించి ఏ కరువు పెడుతూ.. దూసుకు వస్తున్న వ్యతిరేక శక్తుల గురించి హెచ్చరికలు చేస్తూ.. సాగిపోయింది నరేంద్ర మోడీ ప్రసంగం. అప్పట్లో అయోధ్య రామాలయం ప్రారంభోత్సవం రోజున నరేంద్ర మోడీ ఏ విధంగానైతే మాట్లాడారో.. స్వాతంత్ర వేడుకల సందర్భంగా అదే స్థాయిలో తన ప్రసంగాన్ని చేశారు ప్రధాని. భారతదేశానికి పక్కలో బల్లెం లాగా చైనా.. అమెరికా తయారయ్యాయి. భారత్ తన తయారీ రంగాన్ని విస్తృతం చేస్తున్న నేపథ్యంలో ఆ రెండు దేశాలు ఇబ్బంది పెడుతున్నాయి. దేశంలో అంతర్గత కలహాలను సృష్టించడానికి కుట్రలు చేస్తున్నాయి. ఇటీవల కాలంలో జరిగిన నీట్ ఉద్యమం దీనికి ఒక బలమైన ఉదాహరణ. దీని లోతుల్లోకి వెళ్లిన కేంద్ర దర్యాప్తు బృందాలు.. ప్రభుత్వానికి స్పష్టమైన సూచనలు చేశాయి. అప్పటినుంచి నరేంద్ర మోడీ తన సోషల్ మీడియా ఖాతాలో వీడియోలు చేయడం మొదలుపెట్టారు. జనరేషన్ జెడ్ ను ఆకట్టుకోవడం ప్రారంభించారు. అక్కడితోనే ఆగిపోలేదు.. స్వాతంత్ర్య వేడుకలలో జనరేషన్ జెడ్ కి సింహభాగం కేటాయించారు నరేంద్ర మోడీఎర్రకోట మీద నుంచి ఏకకాలంలో నరేంద్ర మోడీ చైనాకు.. పాకిస్తాన్ కు.. అమెరికాకు గట్టిగా హెచ్చరికలు పంపించారు.. 20047 నాటికి వికసిత్ భారత సాధ్యమవుతుందని ప్రకటించారు. భవిష్యత్తు కాలంలో పూర్తిస్థాయిలో సెమీ కండక్టర్ల ప్లాంట్లను ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారతదేశాన్ని ఎదిగే విధంగా చేస్తామని అన్నారు. ప్రస్తుతం ప్రపంచంలోనే అతిపెద్ద వినియోగదారుల మార్కెట్గా భారత్ ఉందని.. అది మన దేశానికి అత్యంత గర్వకారణం అని నరేంద్ర మోడీ ప్రకటించారు. అందువల్లే ప్రపంచం మొత్తం ఇండియా వైపు చూస్తోందని అన్నారు. తయారీ రంగాన్ని బలోపేతం చేసిన నేపథ్యంలో భారతదేశం ఇకపై ఏ దేశాల మీద ఆధారపడకూడదని.. ఆధారపడే అవకాశం లేదని నరేంద్ర మోడీ స్పష్టం చేశారు.ఎందరో వీరుల త్యాగాల ఫలితమే స్వాతంత్ర్యమని.. ప్రతి హృదయం జాతీయ గేయం ఆలపించడంతో మారుమోగుతోందని.. ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురుతోందని.. దేశం సరికొత్త సంకల్పంతో ముందుకు వెళుతుందని.. మన సంకల్పం.. మన కలలు సాకారం అవుతున్నాయని పేర్కొన్నారు. వికసిత్ భారత లక్ష్యాన్ని చేరుకోవడానికి కార్యాచరణ సిద్ధం చేశామని.. భారతదేశం దాన్ని కచ్చితంగా అందుకుంటుందని నరేంద్ర మోడీ ఆశాభావం వ్యక్తం చేశారు. కొన్ని శక్తులు భారతదేశన్ని ఇబ్బంది పెట్టడానికి ప్రయత్నిస్తున్నాయని.. అయినప్పటికీ వాటిని సమర్థవంతంగా ఎదుర్కొని ముందుకు సాగుతామని నరేంద్ర మోడీ ప్రకటించారు.దేశ ఆర్థిక ప్రగతిని వివరిస్తూ.. "ఒకప్పుడు మనల్ని 'ఫ్రాజైల్ ఫైవ్' (అతి బలహీనమైన ఐదు ఆర్థిక వ్యవస్థలు) దేశాల్లో ఒకటిగా లెక్కించేవారు. కానీ, కేవలం 12 ఏళ్లలోనే ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించింది. గడిచిన 12 ఏళ్లుగా ప్రతి ఒక్కరూ దేశాన్ని అభివృద్ధి పథంలో నిలపడానికి కృషి చేస్తున్నారు. స్వాతంత్ర్యానంతరం భారత్ పెద్ద కలలే కన్నది, కానీ ఆశించిన వేగంతో ప్రగతి సాధించలేకపోయాం. ఈ రోజు భారత్ అపూర్వమైన వేగం, ఆత్మవిశ్వాసంతో ముందుకు దూసుకెళతోంది. ఇప్పుడు 140 కోట్ల భారతీయుల సంకల్పాన్ని ఏ శక్తీ ఆపలేదు" అని మోదీ ఉద్ఘాటించారు.భవిష్యత్ లక్ష్యాలపై మాట్లాడుతూ.. "మన కలలు, సంకల్పాలు పెద్దవిగా ఉండాలి. అప్పుడే మన సామర్థ్యాలు ఉన్నత శిఖరాలకు చేరుతాయి. భారత్ సరికొత్త శిఖరాలను అధిరోహించడానికి పెద్ద కలలు కంటోంది. 2047 నాటికి దేశం అభివృద్ధి చెందేలా నేను చూస్తాను. అత్యధిక జనాభా కలిగిన దేశం అభివృద్ధి చెందిన దేశంగా మారినప్పుడు, ప్రపంచం మనల్ని కచ్చితంగా భిన్నంగా చూస్తుంది" అని ప్రధాని పేర్కొన్నారు.ఇటీవల దేశంలోని కొన్ని ప్రాంతాల్లో సంభవించిన వరదలు, కొండచరియలు విరిగిపడటం వల్ల నష్టపోయిన కుటుంబాల బాధను తాను అర్థం చేసుకోగలనని, వారికి యావత్ దేశం అండగా నిలుస్తుందని ప్రధాని మోదీ భరోసా ఇచ్చారు. మరో వైపు భారత 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఒక చారిత్రక, అపూర్వ ఘట్టం ఆవిష్కృతమైంది. దేశ చరిత్రలో తొలిసారిగా ఎర్రకోటపై జరిగిన అధికారిక వేడుకల్లో జాతీయ గేయం 'వందేమాతరం' పూర్తి గీతాన్ని ఆలపించారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో జరిగిన ఈ వేడుకల్లో, ఆర్మీ బ్యాండ్ వందేమాతరం గీతాన్ని వాయించగా, ఆ తర్వాత యథావిధిగా జాతీయ గీతం 'జన గణ మన'ను ఆలపించారు. ఈ ఏడాది జాతీయ గేయానికి 150 ఏళ్లు పూర్తి కావడం ఈ సందర్భానికి మరింత ప్రాధాన్యాన్ని చేకూర్చింది.

# గనుల బిల్లు.. రాష్ట్రాల ఖజానాకు చిల్లు




కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంబంధాలు, పన్నుల వసూళ్లు, సమాఖ్య వ్యవస్థకు సంబంధించి మరోసారి చర్చ తెరపైకి వచ్చింది. రాష్ట్రాల అధికారాలపై కేంద్రం పెత్తనం మరోసారి చర్చకు దారితీసింది. ఇందుకు కారణం తాజాగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వివాదాస్పదమైన గనులు, ఖనిజాల అభివృద్ధి నియంత్రణ చట్ట సవరణ బిల్లు-2026కు లోక్‌సభ, రాజ్యసభ ఆమోదం తెలుపడమే. ఈ బిల్లు ప్రకారం గనులు, ఖనిజాలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వాలు విధించే చాలా రకాల పన్నులు ఆగిపోతాయి. ఈ నేపథ్యంలో దేశవ్యాప్తంగా రాజకీయవేడి రాజుకుంది. రాష్ట్రాల అధికారాల్లోకి కేంద్రం చొచ్చుకురావడం ఏందని, ఇది రాజ్యాంగస్ఫూర్తికి విరుద్ధమని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గనుల బిల్లును వెనక్కి తీసుకోవాలని ప్రధానమంత్రికి, బిల్లుకు ఆమోదం తెలుపవద్దంటూ రాష్ట్రపతికి విజ్ఞాపనలు అందుతున్నాయి. కేంద్ర ప్రభుత్వ వైఖరి రాజ్యాంగం ప్రసాదించిన సమాఖ్య స్ఫూర్తిపై దాడి అని రాజకీయపక్షాలు మండిపడుతున్నాయి. గనుల సంపదను ప్రైవేట్ కంపెనీలకు ధారాదత్తం చేసేందుకు కేంద్రం కంకణం కట్టుకున్నదని ఆగ్రహం వ్యక్తంచేస్తున్నాయి. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల ముగింపు తర్వాత రాజకీయ వేడి రాజుకున్నది. సమావేశాల చివరిరోజు గనులు, ఖనిజాల అభివృద్ధి, నియంత్రణ చట్ట సవరణ బిల్లుకు ఇతర బిల్లులలాగే ఎలాంటి చర్చ జరపకుండా రాజ్యసభ ఆమోదం తెలిపింది. సవరణ బిల్లులో కొత్తగా సెక్షన్ 9డీని పొందుపర్చారు. ఈ సెక్షన్ ప్రకారం గనులపై, ఖనిజాలు కలిగిన భూములపై కేంద్రం విధించిన షరతులు, ఆంక్షల మేరకు తప్ప, ఖనిజాల నాణ్యత, పరిమాణం, రాయల్టీ ఆధారంగా పన్నులు, లెవీలు, సెస్‌లు, ఇతర రుసుములు విధించే స్వతంత్ర అధికారం, బకాయిలను వసూలు చేసే హక్కు రాష్ట్ర ప్రభుత్వాలకు ఉండదు. దీంతో గనుల రంగంలో ఏకరూప ఆర్థిక విధానం సాధ్యమవుతుందని కేంద్రం చెప్తున్నది. కొత్త చట్టంతో లిథియం, కాపర్, కోబాల్ట్ వంటి ఖనిజాల తవ్వకంలో ప్రైవేట్ పెట్టుబడిదారులను ఆకర్షించేందుకు వీలు కలుగుతుందని ప్రభుత్వ వర్గాలు చెప్తున్నాయి. సవరణ చట్టం అమల్లోకి వచ్చే వరకు రాష్ట్ర ప్రభుత్వాలు విధించిన, వసూలు చేసిన పన్నులను తిరిగి చెల్లించాల్సిన అవసరం ఉండదు. గనులు, ఖనిజాలపై పన్నుల విధింపు వివాదం పూర్వాపరాల్లోకి వెళ్తే, 2024లో సుప్రీంకోర్టు వెలువరించిన కీలక తీర్పు గురించి తెలుసుకోవాలి. గనులపై పన్నులు విధించే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు కూడా ఉంటుందని తొమ్మిది మంది న్యాయమూర్తుల ధర్మాసనం స్పష్టంచేసింది. రాష్ట్రాల అధికారాన్ని గనులు, ఖనిజాలు అభివృద్ధి నియంత్రణ చట్టం-1957 పరిమితం చేయబోదని తేల్చిచెప్పింది. తీర్పు అమలును వాయిదా వేయాలన్న కేంద్ర ప్రభుత్వ అభ్యర్థనను తిరస్కరించింది. 2005 ఏప్రిల్ 1 నుంచి చెల్లించాల్సిన బకాయిలనూ రాష్ట్ర ప్రభుత్వాలు వసూలు చేసుకునేందుకు అనుమతిచ్చింది. రాష్ట్రాల హక్కులను కాపాడేలా సుప్రీంకోర్టు తీర్పు రక్షణగా నిలుస్తున్నది. ఈ నేపథ్యంలో రాష్ట్రాల అధికారాలను పరిమితం చేస్తూ కేంద్ర ప్రభుత్వం చట్టాన్నే సవరణ చేసేందుకు సిద్ధమైంది. ఈ మేరకు బిల్లును తెచ్చింది. బిల్లులో కేంద్ర ప్రభుత్వం ఉద్దేశాలను పేర్కొన్నది. విభిన్నమైన పన్నుల కారణంగా గనుల రంగంలో అనిశ్చితి నెలకొన్నదని తెలిపింది. అనేక రకాల చార్జీలు, ఊహించలేని పన్నుల విధానం, వేర్వేరు రేట్లు, గత తేదీల నుంచి కూడా వర్తించే రుసుములను అరికట్టేందుకు బిల్లు రూపొందించినట్టు వివరించింది. ఆర్థిక భారాల కారణంగా గనుల రంగం కుదేలవుతుందని, ఖనిజాల వెలికితీతను నిరుత్సాహపరుస్తుందని, వస్తువులు, సేవల ధరలు కూడా పెరుగుతాయని తెలిపింది.

సవరణ బిల్లుతో అలాంటి సమస్యలను అధిగమించవచ్చని, గనుల రంగంలో ఏకరూపతతో స్థిరత్వం ఏర్పడుతుందని ఆశాభావం వ్యక్తంచేసింది. గెజిట్ నోటిఫికేషన్ తర్వాత సవరణ చట్టం అమల్లోకి రానున్నది.

మరోవైపు కేంద్రం తీసుకొచ్చిన సవరణ బిల్లుపై దేశవ్యాప్తంగా విపక్షాల నుంచి అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికే చాలా రాష్ట్రాల నుంచి కేంద్ర ప్రభుత్వం వివిధ పన్నుల రూపంలో పెద్దఎత్తున నిధులను సమకూర్చుకుంటున్నది. కానీ తిరిగి అదే స్థాయిలో నిధులను తిరిగి మంజూరు చేయడంలేదు. ఈ నేపథ్యంలో గనులపై రాష్ట్రాలు స్వతంత్ర పన్నులు విధించవద్దంటూ కేంద్రం తీసుకొచ్చిన సవరణ బిల్లుతో రాష్ట్రాల ఆదాయానికి గండి కొట్టినట్టే అవుతుంది. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలుపై ప్రభావం పడుతుంది. ఇప్పటికే దేశంలో సమాఖ్య స్ఫూర్తి దెబ్బతినేలా కేంద్రం ఏకపక్ష విధానాలను అమలు చేస్తున్నది. అధికారాలను కేంద్రీకృతం చేసుకోవాలని చూస్తున్నది. ఇప్పుడు గనుల సవరణ చట్టం అందుకు మరో నిదర్శనంగా నిలుస్తున్నది. కేంద్రం తీసుకొచ్చిన బిల్లు వెనుక ప్రైవేట్ కార్పొరేట్ శక్తుల ప్రయోజనాలు కూడా ఇమిడి ఉన్నట్టు కనిపిస్తున్నది. అస్మదీయులైన బడా పారిశ్రామికవేత్తలకు గనులను అప్పనంగా కట్టబెట్టేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వాల అడ్డు తొలగించుకున్నట్టు కనిపిస్తున్నది. కొత్త చట్టంతో ప్రైవేట్ కంపెనీలు ఎక్కడ కావాలంటే అక్కడ గనులను దక్కించుకోవడానికి లైన్ క్లియర్ చేసినట్టు అయింది. ఇప్పటివరకు గనుల తవ్వకంతో రాష్ట్రాలకు పలు రకాలుగా నష్టం వాటిల్లుతున్న ది. అటవీ, పర్యావరణం, జనావాసాలపై ప్రభావం పడుతున్నది. కాబట్టి కొన్నిరకాల నష్టాలను పూడ్చుకోవడానికి రాష్ట్రాలు కూడా పన్నులు, సెస్‌లను విధిస్తుంటాయి. ఇవి వివిధ రాష్ట్రాల్లో వేరుగా ఉంటాయి. కానీ కేంద్రం ఏకరూపత పేరుతో ఏకపక్ష ధోరణి అనుసరిస్తున్నది. జార్ఖండ్, ఒడిశా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలు పుష్కలమైన ఖనిజ సంపదకు నిలయాలు. ఆ రాష్ట్రాలకు ప్రధాన ఆదాయం గనులపై విధించే పన్నుల ద్వారా వస్తుంది. ఇప్పుడు సవరణ చట్టంతో ప్రధానంగా ఆ రాష్ట్రాల ఆర్థిక వనరులపై దెబ్బ పడుతుంది. ఇది ద్రవ్య సమాఖ్య వాదానికి విఘాతం కలిగిస్తుంది. ఇప్పటికే రాష్ట్రాల ప్రభుత్వాలు గనుల కంపెనీల నుంచి వసూలు చేసుకోవాల్సిన బకాయిలు రూ.1.5 లక్షల కోట్ల నుంచి రూ.2 లక్షల కోట్ల వరకు ఉంటాయని కేంద్ర ప్రభుత్వ అంచనా. కొత్త సవరణ చట్టం అమల్లోకి వస్తే ఆ మొత్తం రాష్ట్రాలకు దక్కకుండా పోతుంది. సవరణ అమల్లోకి వచ్చిన తర్వాత రాష్ట్రాలు, పన్నులు వసూలు చేసే అధికారాన్ని కోల్పోతాయి. సమాఖ్య స్ఫూర్తికి విఘాతం కలిగించేలా కేంద్రం తీసుకొస్తున్న చట్టాన్ని సుప్రీంకోర్టులో సవాల్ చేయాలని కేరళ మాజీ ముఖ్యమంత్రి పినరాయి విజయన్, ఆ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ చట్టంపై న్యాయపోరాటం చేస్తామని కేరళ సీఎం వీడీ సతీశన్ తేల్చిచెప్పారు. రాష్ట్ర ప్రభుత్వాల అధికారాలను కేంద్రం కబ్జా చేస్తున్నదని మండిపడ్డారు. రాష్ట్రాల సంపదను రాష్ట్రాల ప్రజల కోసమే ఖర్చు పెట్టాలని ఒడిశాకు చెందిన బిజూ జనతాదళ్ డిమాండ్ చేసింది. మైనింగ్ వల్ల పర్యావరణపరంగా, సామాజికంగా చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని, ఆదాయానికి గండి కొట్టడం సరికాదని పేర్కొన్నది. ఈ మేరకు ప్రధానమంత్రి నరేంద్రమోదీకి లేఖ రాశారు. ప్రతిపక్షాల మాటలపై మౌనవ్రతం పాటించే కేంద్రం సమాధానం ఏంటో తెలిసిందే. కేంద్రం చట్టాలు తీసుకొచ్చేటప్పుడు సమా ఖ్య స్ఫూర్తిని దృష్టిలో పెట్టుకోవాల్సిన అవసరమున్నది. కానీ మోదీ నేతృత్వంలోని బీజేపీ సర్కార్ అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నది. కేంద్రీకృత అధికార వ్యవస్థను విశ్వసిస్తూ రాష్ట్రా ల హక్కులకు విఘాతం కలిగిస్తున్నది. అటవీ హక్కులను కాలరాస్తూ, గిరిజనులు, ఆదివాసు ల జీవితాలను చిన్నాభిన్నం చేస్తూ, ప్రభుత్వ రంగ సంస్థలను అడ్డికిపావుశేరు అప్పనంగా ప్రైవేట్‌కు కట్టబెడుతూ ఏకపక్ష వైఖరిని అనుసరిస్తున్నది. ఇప్పుడు కొత్తగా కార్పొరేట్లకు రెడ్ కార్పెట్ పరుస్తూ గనులను కట్టబట్టేందుకు గ్రీన్ సిగ్నల్ ఇస్తున్నది. దేశ సంపదను అందినకాడికి తవ్వుకునేందుకు అవకాశం కల్పిస్తున్నది. అయితే దేశంలోని వివిధ రాష్ట్రాల్లో విభిన్న పరిస్థితులు, అవసరాలు, పర్యావరణం, ప్రభావం ఉంటాయని కేంద్రం మర్చిపోకూడదు. వీటిని దృష్టిలో పెట్టుకొని, రాష్ట్రాల హక్కులను పరిగణనలోకి తీసుకోవాలి. రాజ్యాంగ స్ఫూర్తిని గౌరవించాలి. అంతేకానీ ఏకరూపత పేరుతో ఏకపక్షంగా వ్యవహరిస్తే అది రాజ్యాంగ, సమాఖ్య స్ఫూర్తికి విఘాతం కలిగించినట్టే

# సవాళ్లకు సన్నద్ధం చేసే విద్యావిధానం కావాలి




నీట్ పరీక్షా పత్రం పదే పదే లీక్ కావడంతో మొదలైన నిరసన ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద అసంతృప్తికి వేదికగా మారి దేశవ్యాప్తంగా యువత విద్యావిధానంలో వైఫల్యాలపై ఉద్యమించింది. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు పట్టుపట్టిన యువత చివరకు విజయం సాధించింది. మంత్రి రాజీనామాకు ప్రాధాన్యత ఇచ్చారు. కానీ ఆయన స్థానంలో విద్యాశాఖను ఎవరికి అప్పగించారనే అంశాన్ని పట్టించుకోలేదు. మంత్రుల రాజీనామాలు యూపీఏలో ఉంటాయి, కానీ ఎన్డీయేలో కాదు అంటూ కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ వ్యాఖ్యానించిన తర్వాత ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా విషయంలో యువత డిమాండ్‌కు ప్రధాని మోదీ తలొగ్గారు. ప్రధాన్ స్థానంలో నియమించిన కొత్త విద్యాశాఖ మంత్రి ప్రహ్లాద్ జోషిని చూస్తే యువత భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని తీసుకున్న నిర్ణయంలా కనిపించడం లేదు. జోషి చదివింది సాధారణ బీఏనే. ప్రపంచానికి ఏఐ సవాల్ విసురుతున్న కాలంలో యువతను దీనికి అనుగుణంగా తీర్చిదిద్దడానికి విద్యావంతుడైన విద్యాశాఖ మంత్రి అవసరం ఎంతో ఉన్నది. కృత్రిమ మేధ ప్రపంచాన్ని వణికిస్తున్నది. ప్రపంచాన్ని శాసిస్తున్న ఐటీ కంపెనీలు కూడా ఏఐ ప్రభావం ఎంతవరకు ఉంటుందో చెప్పలేక పోతున్నారు. ఎలాన్ మస్క్ లాంటి వారు ఏఐ ఒక్క ఐటీ ఉద్యోగాలనే కాదు, డాక్టర్లు, లాయర్ల వృత్తులను కూడా మింగేస్తుందని జోస్యం చెప్తున్నారు. భారతీయ యువతకు ప్రపంచ వ్యాప్తంగా ఉద్యోగావకాశాలు లభిస్తున్నాయంటే అది ఐటీ రంగంతోనే. ఏఐ ఐటీ రంగాన్ని మింగేస్తే మొదట బలయ్యేది భారతీయ యువతనే. ఈ నేపథ్యంలో ఏఐ విసురుతున్న సవాళ్లకు యువతను సన్నద్ధం చేసే విద్యావిధానం ఉండాలి. మన దేశ యువతకు భవిష్యత్తులో ఏఐ, సెమీ కండక్టర్లు, డాటా సైన్స్, రోబోటిక్స్, పరిశోధన వంటి రంగాల్లో ఉద్యోగావకాశాలు ఉన్నాయి . ఇవన్నీ విద్యావిధానంతో ముడిపడి ఉన్నాయి. మన యువతను 2030-40లో లభించే ఉద్యోగాలకు సిద్ధం చేస్తున్నామా? ఆ మేరకు మన విద్యావ్యవస్థలో సంస్కరణలు చేపడుతున్నామా? లేదా? అనేది మన దేశ భవిష్యత్తును నిర్ణయిస్తుంది. నాస్కామ్ నివేదిక ప్రకారం ఈ ఆర్థిక సంవత్సరం నాటికి మన దేశ టెక్నాలజీ రంగంలో ప్రత్యక్షంగా 60 లక్షల ఉద్యోగాలకు చేరుకుంటాం. ఒక్క సంవత్సరంలోనే 1.35 లక్షల ఉద్యోగాలు పెరుగుతాయని అంచనా. రాజీవ్ గాంధీ ఆధునిక విద్యను అభ్యసించిన వ్యక్తి కావడంతో తన పాలనా కాలంలో సాంకేతిక విప్లవానికి ప్రాధాన్యం ఇచ్చారు. అంతకుముందు ల్యాండ్ లైన్ ఫోన్ కనెక్షన్ కావాలంటే ఏడేండ్ల పాటు నిరీక్షించాల్సి వచ్చేది. మన్మోహన్ సింగ్ ఆర్థిక రంగంలో నిపుణుడు కావడంతో అయన హయాంలో చేపట్టిన ఆర్థిక సంస్కరణల వల్ల దేశానికి మేలు జరిగింది. పీవీ నరసింహారావు ప్రధాన మంత్రిగా ఉన్నప్పుడు బంగారం విదేశాలకు తాకట్టు పెట్టిన స్థితిలో ఆర్థిక సంస్కరణలు చేపట్టి దేశాన్ని గట్టెక్కించారు. ఆయన హయాంలో తీసుకున్న నిర్ణయం వల్లనే ఐటీ రంగంలో లక్షల మందికి ఉపాధి లభిస్తున్నది. పాలకులు ఉన్నత విద్యావంతులైనపుడు ఆ ప్రభావం విధానాల మీద, దేశం మీద ఉంటుంది. పాఠ్యపుస్తకాల్లో బాబర్ గురించి ఉండాలా? వద్దా? అనే చర్చలు రాజకీయ ప్రయోజనాన్ని కలిగించవచ్చు. కానీ దేశానికి ప్రయోజనం లేదు. యువతలో పెల్లుబికిన అసంతృప్తి కేవలం నీట్ లీకేజ్ మీద మాత్రమే కాదు. పెరుగుతున్న నిరుద్యోగం, తగ్గుతున్న ఉపాధి అవకాశాల మీద నెలకొన్నది. మన దేశంలో రాజకీయాల్లో, ఎన్నికల్లో మతం, కులం, ప్రాంతం, సెంటిమెంట్ ప్రధాన పాత్ర వహిస్తున్నది. జంతర్ మంతర్‌లో జెన్-జీ ఈ చర్చలను కాదని, విద్యావిధానం మీదకు మళ్లేటట్టు చేసి, సక్సెస్ అయ్యారు. జెన్ జీని చూసి వివిధ రాష్ట్రాల్లో విద్యార్థులు తమ పాఠశాలల్లో టీచర్లు లేరని, మరుగుదొడ్లు, మంచినీరు, కనీస సౌకర్యాలు లేవని ఆందోళన చేసి వీటిని సాధించుకుంటున్నారు. రాజకీయ నాయకత్వం సైతం సంప్రదాయ మార్గాన్ని పక్కన పెట్టి దేశానికి మేలు చేకూర్చే దిశగా.. ముఖ్యంగా యువత కోసం సముచిత నిర్ణయాలు తీసుకోవాలి.

నవగీతం
తెలుగు దినపత్రిక
ఆదివారం
16 ఆగస్టు 2026

# జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా 80 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు.





## ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన పోలీస్ స్టాల్, డాగ్ స్క్వాడ్ ప్రదర్శన

**జగిత్యాల, ఆగస్టు15,(నవగీతం):** 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని జగిత్యాల జిల్లా పోలీస్ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జాతీయ పతాకానికి గౌరవ వందనం సమర్పించారు. జాతీయ పతాకావిష్కరణ అనంతరం పోలీస్ అధికారులు, సిబ్బంది జాతీయ గీతాన్ని ఆలపించారు. దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన స్వాతంత్ర్య సమరయోధులను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ప్రజలందరికీ, అధికారులకు, సిబ్బందికి ముందుగా 80వ స్వాతంత్ర దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. ప్రతీ ఒక్కరూ దేశసేవకు పునరంకితం కావాలన్నారు. స్వాతంత్ర పోరాటాన్ని గుర్తు చేసుకోవడం, భారతదేశానికి స్వేచ్ఛ కల్పించిన త్యాగధనులను స్మరించుకోడం మనందరి బాధ్యత అన్నారు. పోలీసు అధికారులు జాతి సమగ్రత, సమాజంలో శాంతి స్థాపనకు కృషి చేయాలన్నారు. ఎందరో మహానుభావులు త్యాగఫలమే ఈరోజు మనందరం స్వేచ్ఛగా, స్వతంత్రంగా జీవిస్తున్నామని తెలిపారు. మహానుభావుల త్యాగాలను నిరంతరం స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళ్లాలన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరూ దేశ ఐక్యత, సమగ్రత మరియు సార్వభౌమత్వాన్ని కాపాడేందుకు తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని ఎస్పీ గారు పిలుపునిచ్చారు. కులం, మతం, ప్రాంతం వంటి భేదాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ దేశ అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు.

**ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన పోలీస్ స్టాల్, డాగ్ స్క్వాడ్ ప్రదర్శన.**

స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా పోలీస్ పరేడ్ మైదానంలో ఏర్పాటు చేసిన స్టాల్స్ లో పోలీస్ శాఖ వారిచే ఏర్పాటు చేయబడిన స్టాల్, డాగ్ స్క్వాడ్ ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ యొక్క స్టాల్ లో పోలీస్ వ్యవస్థ పనితీరు, శాంతిభద్రతల పరిరక్షణ కోసం ఉపయోగించే అధునాతన సాధనాలు, పోలీస్ శాఖ అవలంబిస్తున్న సాంకేతిక పరిజ్ఞానం, సైబర్ క్రైమ్, షీ టీమ్స్, ఫ్రింగర్ ప్రింట్, కమ్యూనికేషన్, బాంబ్ డిస్పోసల్ టీమ్, ఆయుధాల గ్యాలరీ డాగ్ స్క్వాడ్ , మొదలగు వాటి పై సవివరంగా తెలియజేసేందుకు ఏర్పాటుచేసిన స్టాల్స్ ల ప్రదర్శన అందరిని ఆకర్షించిందిఈ యొక్క కార్యక్రమశీ లో అదనపు ఎస్పీ చేతన్ నితిన్ డీఎస్పీ పురుషోత్తం రెడ్డి,రాములు, రవికుమార్, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు కిరణ్ కుమార్ వేణు, సైదులు ఇన్‌స్పెక్టర్లు ఆరిఫ్ అలీ ఖాన్,శ్రీనివాస్,కరుణాకర్, రాజ్ కుమార్, ,ఎస్.ఐ లు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



## ఘనంగా 80 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు

### ప్రైవేట్ కు దీటుగా వర్షకొండలో ప్రభుత్వ పాఠశాల





**ఇబ్రహీంపట్నం,ఆగస్టు15,(నవగీతం)** ఇబ్రహీంపట్నం మండలం వర్షకొండ గ్రామంలో పంచాయతీ కార్యాలయంలో, ప్రభుత్వ పాఠశాలలో మువ్వన్నెల జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో పిల్లలు దేశభక్తి గీతాలు పడగా, విద్యార్థులు సంస్కృతిక కార్యక్రమాలతో వేడుకకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా సర్పంచ్ పొనుకంటి చిన్న వెంకట్, మాట్లాడుతూ,ఎందరో మహనీయులు తమ ప్రాణాలను అర్పించి మనకు స్వాతంత్రాన్ని అందించిన వారిని స్మరించుకుంటూ వారి కీర్తిని,ప్రతి పౌరుడు అందిపుచ్చుకోవాలని సూచించారు. స్వతంత్ర ఉద్యమంలో కీలక భూమిక పోసించిన వందేమాతరం గేయం 150 సంవత్సరాలు పూర్తయినందున గేయాన్ని ఆలపించడం ఎంతో సంతోషదాయకమని తెలిపారు. విద్యార్థులు మంచి ఫలితాలు సాధించడానికి క్రమశిక్షణ, సమయపాలన, అలాగే రోజు ప్రణాళికబద్దాంగా చదవడం చాలాముఖ్యం. గురువులను గౌరవిస్తూ పాఠాలను శ్రద్ధగా వింటూ సందేహాలను ఎప్పడికప్పుడు నివృత్తి చేసుకోవడం ద్వారా విద్యార్థుల జీవితాలు ఉన్నత శిఖరాలకు చేరుతాయని అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి రాజేందర్, మాట్లాడుతూ పిల్లలందరికి విద్యనందించడం మనందరి సామజిక బాధ్యత, సమాజంలో ప్రతి ఒక్కరూ చదువుకుంటేనే దేశం అభివృద్ధి చెందుతుంది, తమ పిల్లలు బాగా చదువుకొని ఎదగాలని, ప్రయోజకులు కావాలని ప్రతి తల్లి తండ్రి కోరుకుంటారు. అలాంటి తల్లితండ్రులు, పాఠశాల విద్యభివృద్ధిలో భాగస్వములైతే విద్యా అన్ని విధాలుగా అభివృద్ధి చెందడమే గాక విద్యా ప్రమాణాలు మేరుగవుతాయని తెలిపారు. గత సంవత్సరం పదవ తరగతి పలితల్లో ప్రతిభ కనబరిచి మంచి ర్యాంకులు సాధించిన విద్యార్థులకు ఉపాధ్యాయులు బి రాజేందర్, సర్పంచ్ పొనుకంటి వెంకట్, జ్ఞాపికలు (మెమోంటోలు )అరువందల రూపాయల నగదు బహుమతులతో ఘనంగా సత్కరించారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులలో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయని పేర్కొన్నారు. ఈ సంవత్సరం కూడా వంద శాతం ర్యాంకులు సాధించి పాఠశాలకు, గ్రామనికి మంచి పేరు తేవాలని కోరారు. అనంతరం నృత్య ప్రదర్శన, వేశాధారణ పోటిల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రంలో ప్రధానోపాధ్యాయులు అచ్చ విజయ్ భాస్కర్,కార్యదర్శి ప్రవీణ్. ఉపసర్పంచ్ తుమ్మల జయ, వార్డు సభ్యులు, ఉపాధ్యాయుల బృందం, నాయకులు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవలకు ప్రశంసలు



**మల్లాపూర్,ఆగస్టు15,(నవగీతం)** స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మల్లాపూర్ మండల పరిధిలో ఉత్తమ సేవలందించిన పలువురు ఉద్యోగులకు ప్రశంసలు దక్కాయి. శనివారం జిల్లా కేంద్రంలో జరిగిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర మైనారిటీ సంక్షేమ, పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ శాఖ మంత్రి అజారుద్దిన్, జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్, ఎన్ పిడిసిఎల్ సూపరింటెండెంగ్ ఇంజనీర్ బొంకూరి సుదర్శనం ల చేతులమీదుగా ఏఎస్ఐ భూపతి ప్రకాష్, తహశీల్దార్ కార్యాలయంలోని రికార్డు అసిస్టెంట్ గుగ్లావత్ రజీత, ఎంపిడివొ కార్యాలయంలోని కంప్యూటర్ ఆపరేటర్ అనిల్, లైన్ ఇన్స్టుక్టర్ అందె ప్రకాష్, ఎపివొ సతీష్ లు ప్రశంసాపత్రాలు అందుకున్నారు. ఈ సందర్భంగా సంబంధిత శాఖ ఉన్నతాధికారులు, సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, అభినందించారు.

## ప్రెస్‌క్లబ్‌లో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు



**మల్లాపూర్,ఆగస్టు15,(నవగీతం):** మల్లాపూర్ మండల కేంద్రంలోని టీయూ డబ్ల్యూజే (ఐజేయూ)ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో స్వతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భ ంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గుగ్గిళ్ల రాజశేఖర్ జాతీయ జెండాను ఎగురవేశారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయులకు ఘన నివాళు లు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు నిమిషకవి రాజేష్, మండల ఉపాధ్యక్షుడు సభావత్ మల్లేష్, ప్రధాన కార్యదర్శి బద్దం శ్రీనివాస్ రెడ్డి, సభ్యులు వాసం మధుకర్, సింగిరెడ్డి అశోక్ రెడ్డి, బద్దం రాంచంధర్ రెడ్డి, పెంబి మహేందర్, స్థానిక అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రతిష్టాత్మక పోలీసు పతకాలకు ఎంపికైన 10 మంది పోలీసులు

### అధికారులను అభినందించి, పతకాలను అందజేసిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్






**జగిత్యాల,ఆగస్టు15,(నవగీతం) :** పోలీస్ శాఖలో విశేషమైన సేవలు అందించి, విధి నిర్వహణలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచినందుకు కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు ప్రదానం చేసే అత్యంత ప్రతిష్టాత్మకమైన సేవ, ఉత్తమ సేవ పోలీస్ పతకాలకు ఎంపికైన 10 మంది పోలీస్ అధికారులు, సిబ్బంది జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పతకాలకు ఎంపికైన అధికారులను ప్రత్యేకంగా అభినందించి, వారికి పతకాలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. పోలీస్ శాఖలో నిబద్ధతతో, అంకితభావంతో సేవలందిస్తున్న అధికారులకు ఈ గుర్తింపు లభించడం జిల్లా పోలీస్ శాఖకు గర్వకారణమని పేర్కొన్నారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ, పోలీస్ శాఖలో ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ కోసం అహర్నిశలు కృషి చేసే సిబ్బందికి వారి సేవలకు తగిన గుర్తింపు ఎప్పటికైనా లభిస్తుందని అన్నారు. కష్టపడి పనిచేసే వారికి ప్రభుత్వం మాత్రమే కాకుండా సమాజం నుంచి కూడా గౌరవం దక్కుతుందని తెలిపారు. ఈ పతకాలు కేవలం వ్యక్తిగత గౌరవం మాత్రమే కాకుండా మొత్తం పోలీస్ శాఖకు గౌరవాన్ని తీసుకువస్తాయని అన్నారు. ఇప్పటికే పతకాలకు ఎంపికైన అధికారులు, సిబ్బంది తమ సేవలను మరింత మెరుగుపరుచుకుంటూ ప్రజలకు ఉత్తమమైన పోలీసింగ్ అందించాలని, భవిష్యత్తులో మరిన్ని జాతీయ, రాష్ట్ర స్థాయి పురస్కారాలు అందుకోవాలని ఆకాంక్షించారు. పోలీస్ శాఖ ప్రతిష్టను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లే విధంగా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు. ఈ యొక్క కార్యక్రమశీ లో అదనపు ఎస్పీ చేతన్ నితిన్ ఐపీఎస్,డీఎస్పీ పురుషోత్తం రెడ్డి, రవికుమార్, ఎస్బి ఇన్‌స్పెక్టర్ ఆరిఫ్ అలీ ఖాన్, సిబ్బంది పాల్గొన్నారు.

## టీఆర్ఎస్ కార్యాలయంలో జాతీయ పతాకాన్నిఆవిష్కరించిన డా. రఘు



**మెట్ పల్లి,ఆగస్టు15,(నవగీతం)** భారత స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని మెట్‌పల్లిలోని తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) పార్టీ కార్యాలయంలో, కోరుట్ల నియోజకవర్గ కేంద్రంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీఆర్ఎస్ కోరుట్ల నియోజకవర్గ ఇన్‌చార్జి డా. రఘు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జెండాకు వందనం చేశారు. అనంతరం స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ నివాళులర్పించారు. దేశానికి రాజకీయ స్వాతంత్ర్యం లభించినప్పటికీ, సమాజంలోని ప్రతి వర్గానికి విద్య, వైద్యం, ఉపాధి, ఆర్థిక భద్రత, సామాజిక న్యాయం అందినప్పుడే స్వాతంత్ర్య ఫలాలు ప్రతి కుటుంబానికి చేరుతాయని డా. రఘు పేర్కొన్నారు. సమానత్వం, సామాజిక న్యాయం, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యువజన నాయకులు, అభిమానులు పాల్గొని జాతీయ పతాకానికి వందనం చేశారు.

## ములుగు కలెక్టరేట్లో ఘనంగా 80 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు.

### జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన కలెక్టర్ బి. హేమంత్ సహదేవరావు.



**ములుగు, ఆగస్టు 15.(నవగీతం)** ములుగు. 80వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శనివారం స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బోర్ఢేడే హేమంత్ సహదేవరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అధికారులకు సిబ్బందికి, విద్యార్థులకు స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. దేశ స్వాతంత్రం కోసం ప్రాణత్యాగాలు చేసిన మహనీయుల సేవలను ప్రతి ఒక్కరు స్మరించుకోవాలి అని వారి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని దేశ అభివృద్ధికి ప్రజా సంక్షేమానికి అంకిత భావంతో కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వ అధికారులు, సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉన్నత లక్ష్యాలను సాధించాలని భవిష్యత్తులో దేశానికి మంచి పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులకు నోటుబుక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు రెవెన్యూ సి. హెచ్. మహేందర్,స్థానిక సంస్థలు జి. సంపత్ రావు ఆర్డీవో కృష్ణవేణి,డి. ఆర్. ఓ. రవికుమార్ జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి షా పైజల్ హుస్సేనీ, జిల్లా విద్యాశాఖ అధికారి సిద్ధారెడ్డి,జిల్లా పౌర సంబంధాల అధికారి ఎం.డి. రఫీక్ కలెక్టరేట్ ఏ.ఓ.రాజ్ కుమార్, కలెక్టరేట్ విభాగాల పర్యవేక్షకులు కలెక్టరేట్ కాంప్లెక్స్ పరిధిలోని వివిధ శాఖల అధికారులు సిబ్బంది పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నవగీతం
తెలుగు దినపత్రిక
ఆదివారం
16 ఆగస్టు 2026

## స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో చిన్నారులు.

**మతాలు లేవు భేదాలు లేవు. మనమంతా భారతీయులమే.**



**ములుగు,ఆగష్టు 15.( నవగీతం)** నూగూరు వెంకటాపురం. మండలంలోని మరికాల కొత్తూరు గ్రామంలో యంపీపీఎస్ పాఠశాలలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. దేశానికి స్వాతంత్ర్యం లభించి 79 సంవత్సరాలు పూర్తయి, 80వ సంవత్సరంలోకి అడుగుపెట్టిన సందర్భంగా పాఠశాల ఆవరణలో జాతీయ స్ఫూర్తి ఉట్టిపడేలా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో పాల్గొని, దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయుల త్యాగాలను స్మరించారు. విద్యార్థులు త్రివర్ణ పతాక రంగులతో అలంకరించుకుని దేశభక్తిని చాటారు. చిన్నారుల ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు, దేశభక్తి నినాదాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయుడు కాపుల విజయ్ మాట్లాడుతూ,మన దేశం కేవలం భౌగోళికంగా ఒకటైన దేశం కాదనీ, భిన్నత్వంలో ఏకత్వానికి నిలువెత్తు నిదర్శనం అనీ హిందూ, ముస్లిం, క్రైస్తవ అనే మత భేదాలు మన మధ్య ఉండకూడదనీ మనమంతా ముందుగా భారతీయులం. స్వాతంత్ర్య సమరయోధులు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా దేశం కోసం పోరాడారు. వారి త్యాగాలను గుర్తుంచుకుని దేశ ఐక్యత, సౌభ్రాతృత్వం, సమానత్వం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి అని సందేశమిచ్చారు. విద్యార్థుల్లో దేశభక్తి, జాతీయ సమైక్యత, సోదరభావం పెంపొందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పాఠశాల సిబ్బంది తెలిపారు. దేశం కోసం పోరాడిన మహనీయుల స్ఫూర్తితో.. భవిష్యత్ భారతాన్ని నిర్మించే బాధ్యత నేటి విద్యార్థులదే అని పేర్కొన్నారు.ఈ స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామస్థులు ఉత్సాహంగా పాల్గొనడంతో పాఠశాల ప్రాంగణం దేశభక్తి నినాదాలతో మార్మోగింది. ఈ వేడుకలు గ్రామస్థులను, విద్యార్థుల తల్లిదండ్రులను విశేషంగా ఆకట్టుకున్నాయని స్థానిక గ్రామస్తులు ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.

## మాజీ ఎంపీపీ అన్నారుగూడెంలో కుటుంబాలు పరామర్శ



**తల్లాడ,ఆగస్టు15,(నవగీతం)** తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామంలో మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు శనివారం పలు కుటుంబాలను పరామర్శించారు. స్థానిక బీసీ కాలనీలో ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన చల్లా జ్యోతి ఈరోజు ఆమె దశదిన కార్యక్రమం వారి గృహంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఆయన హాజరై అమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అదే కాలీనికి చెందిన తురక పెదబ్రహ్మాం అనారోగ్యంతో శనివారం ఉదయం మృతి చెందారు. విషయం తెలుసుకొన్న మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు వెంటనే ఆ గ్రామ సర్పంచ్ గొడ్ల ప్రభాకర్,మరి కొంతమంది స్థానిక నాయకులతో కలిసి పెద్దబ్రహ్మాం గృహానికి చేరుకొని పెద్దబ్రహ్మాం మృతదేహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.కుటుంబ సభ్యులకు ధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామ సర్పంచ్ గొడ్ల ప్రభాకర్,గోపాలపేట ఉప సర్పంచ్ శనక్కాయల సత్యనారాయణ, సీనియర్ నాయకులు పులి వెంకట నరసయ్య, గోపాలపేట మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు నరసింహారావు, పాత్రికేయులు ఉపేందర్,యూత్ నాయకులు గొడ్ల జాన్ వెస్లీ,ఇస్నపల్లి చిన్న కృష్ణ,నగేష్, నరసింహారావు తదితరులు ఉన్నారు.

## మండల క్లబ్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



రాయికల్,ఆగస్టు 15(నవగీతం) రాయికల్ పట్టణంలోనీ మండల క్లబ్,కళ్యాణ మండపం లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా క్లబ్ కార్యదర్శి వాసరి రవి జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు.అనంతరం క్లబ్ సభ్యులు జాతీయ గీతాలు చేశారు ఈ సందర్భంగా క్లబ్ కార్యదర్శి రవి మాట్లాడుతూ కలిసికట్టుగా సభ్యులందరూ కృషి చేయాలని, మండల క్లబ్ ద్వారా సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని,దీనిలో అందరు భాగస్వాములు అవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో బొంగోని భూమా గౌడ్, బత్తినీ భూమయ్య,కొత్తపల్లి ప్రసాద్,కొత్తపల్లి గోపాల్,కడకుంట్ల జనార్ధన్,లక్ష్మీనారాయణ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు ప్రతి గడపకు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం.

**త్రివర్ణ పథకాన్ని ఆవిష్కరించిన రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్క.**



**ములుగు,ఆగష్టు15,(నవగీతం)** ములుగు జిల్లా కేంద్రంలోని తంగేడు మైదానంలో నిర్వహించిన 80 స్వాతంత్ర దినోత్సవ వేడుకలు దేశభక్తి జాతీయ స్ఫూర్తి వెల్లువిరిసేలా అట్టహాసంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి ధనసరి అనసూయ సీతక్క త్రివర్ణ పథకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించి జిల్లా ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి జిల్లా ప్రగతి నివేదికను వివరిస్తూ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రభుత్వం అమలు చేస్తున్నటువంటి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అర్హులైనటువంటి ప్రతి ఒక్కరికి చేరేలా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. అంతేకాకుండా జిల్లాలోని వివిధ రంగాలలో సాధించిన ప్రగతిని వివరించారు. అనంతరం స్వాతంత్ర సమరయోధులను ఘనంగా సత్కరించారు. విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనపరిచిన అధికారులు ఉద్యోగులు సిబ్బందికి మంత్రి ప్రశంసా పత్రాలను అందజేసి అభినందించారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో జెడ్ పి హెచ్ ఎస్ ములుగు పిఎం శ్రీ కి జి ఎం ఎస్ బండారుపల్లి బ్రాహ్మణ విద్యాలయం టి.జి.ఎస్ డబ్ల్యూ ఆర్ జె సి (బాలికల) ములుగు బాల సదనం చిన్నారుల విద్యార్థులు ప్రదర్శించిన దేశభక్తి జాతీయ సమైక్యతను చాటి చెప్పే సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. చిన్నారుల ప్రదర్శనలు ఆహ్వానితులను అలరించడంతోపాటు ప్రతి ఒక్కరిలో దేశభక్తి భావాన్ని పెంపొందించాయి. విద్యార్థులను మంత్రి జిల్లా ఉన్నతాధికారులు ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల ప్రదర్శన స్టాళ్ళను మంత్రి సందర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హేమంత్ సహదేవరావు, జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, డి ఎఫ్ ఓ వికాస్ మీనా, అదనపు కలెక్టర్లు సిహెచ్ హేమ సుందరం జి.సంపత్ రావు అదనపు ఎస్పీ సదానందం గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్, మున్సిపాలిటీ చైర్ పర్సన్ చింత నిప్పుల చంద్రకళ, ఆర్డీవో కృష్ణవేణి, డిఆర్ఓ రవికుమార్, ఆత్మ కమిటీ ములుగు డివిజన్ చైర్మన్ రవీందర్ రెడ్డి మరియు జిల్లా అధికారులు ప్రజా ప్రతినిధులు ఉద్యోగులు విద్యార్థులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రాయికల్ ప్రెస్ క్లబ్ జాక్ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**రాయికల్,ఆగస్టు 15(ప్రతినిధి)** రాయికల్ పట్టణంలోని స్థానిక ప్రెస్ క్లబ్ (జాక్) కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు చింతకుంట సాయికుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయులు, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. వారి త్యాగాల ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం లభించిందని పేర్కొంటూ, వారి ఆశయాలను ప్రతి ఒక్కరూ ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి సింగిడి శంకరయ్య కోశాధికారి కడకుంట్ల జగదీశ్వర్ ఉపాధ్యక్షులు సింగని శ్యాంసుందర్ సంయుక్త కార్యదర్శి తిరుమల శంకర్ సీనియర్ పాత్రికేయులు నాగమల్ల శ్రీకర్. పటేల్ నరేందర్. బొంగోని శ్రీనివాస్ వాసం లింబాద్రి



ఇమ్మడి విజయకుమార్ అనుపురం లింబాద్రి. జితేందర్ కళ్లెం శ్రీనివాస్. ఓరుగంటి భీమరాజ్,కోమటిరెడ్డి కృష్ణారెడ్డి. మాణిక్యం గంగాధర్,గన్నవరం గంగాధర్,మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## త్యాగధనులను స్మరించుకోడం మనందరి బాధ్యత..!

**మున్సిపల్ చైర్మన్ కట్కం రవీంధర్**

**రాయికల్,ఆగస్టు 15,(నవగీతం)** భారతదేశానికి స్వేచ్ఛ కల్పించిన త్యాగధనులను స్మరించుకోడం మనందరి బాధ్యత అని మున్సిపల్ చైర్మన్ కట్కం రవీంధర్ అన్నారు. శనివారం రాయికల్ మండలం ,పట్టణంలోని 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. రాయికల్ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ కట్కం రవీంధర్,తహసిల్దార్ కార్యాలయంలో తాహ సిల్దార్ నాగర్జున,మండల అభివృద్ధి కార్యాలయంలో ఎంపీడీవో చిరంజీవి,పోలీస్ స్టేషన్లో ఎస్ఐ సుధీర్, మండల విద్యా వనరుల కార్యాలయంలో ఎంఈఓ రాఘవులు, వ్యవసాయ కార్యాలయంలో ఏవో ముక్తేశ్వర్,రాయికల్,భూపతిపూర్ సింగిల్ వుండు కార్యాలయంలో సింగిల్ విండో చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి,ముత్యంరెడ్డి,ఆయా



గ్రామపంచాయతీలో సర్పంచులు జెండాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ రవి మాట్లాడుతూ బ్రిటిష్ పాలన నుంచి దేశానికి విముక్తి కల్పించేందుకు ఎందరో స్వాతంత్ర్య సమరయోధులు తమ ప్రాణాలను త్యాగం చేశారని అన్నారు. 1857 సిపాయి తిరుగుబాటు నుంచి ఝాన్సీ లక్ష్మీబాయి వంటి వీరనారులు, వేలాది మంది స్వాతంత్ర్య సమరయోధులు చేసిన పోరాటం స్ఫూర్తిదాయకమన్నారు.స్వాతంత్ర్యం నా జన్మహక్కు అని చాటిన లోకమాన్య బాలగంగాధర్ తిలక్, శాంతి, అహింస మార్గంలో స్వాతంత్ర్య ఉద్యమాన్ని శిఖరాగ్రానికి చేర్చిన మహాత్మా గాంధీ, ఆజాద్ హింద్ ఫౌజ్‌ను నడిపిన నేతాజీ సుభాష్ చంద్రబోస్, చిరునవ్వుతో ఉరికంబం ఎక్కిన భగత్‌సింగ్ వంటి ఎందరో మహనీయుల త్యాగఫలమే నేటి స్వాతంత్ర్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ టి. మనోహర్, వైస్ చైర్ పర్సన్ తురగ సౌజన్య, తోపారపు స్రవంతి, భుక్యా రాకేష్ నాయక్,కూనారపు మానస,వేముల మౌనిక,ఎలిగేటి దివ్య,పల్లికొండ గంగాధర్, బత్తిని మహేశ్వరి,మచ్చ గంగ లక్ష్మి,పుర్రె శ్రీధర్,కల్లెడ ధర్మపురి,మేనేజర్ వెంకటి,కో ఆప్షన్ సభ్యులు ఇర్ఫాన్,సుధ వేణి లత, మహేష్, ఇంత్యాస్ పర్వీన్, నాయకులు తురగ శ్రీధర్,మచ్చ శేఖర్,ఎలిగేటి అనిల్,బత్తిని నాగరాజు,తోపారపు సురేష్,కూనారపు భూమేష్,రాము,మెప్మా సిబ్బంది,కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రగల్లపల్లి పాఠశాలలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు.

**జాతీయ పతాకానికి సెల్యూట్ చేసిన చిన్నారులు**



**ములుగు, ఆగష్టు15,(నవగీతం)** వాజేడు మండల పరిధిలోని ప్రగల్లపల్లి గ్రామం లో శనివారం ప్రభుత్వ పాఠశాల యందు 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు ప్రవల్లిక జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు దేశభక్తి ఉత్సాహంతో జాతీయ గీతాలాపన చేసి జెండాకు సెల్యూట్ చేశారు. అంతేకాకుండా పాఠశాల ప్రాంగణాన్ని త్రివర్ణ పతాకాలతో అందంగా అలంకరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన స్థానిక సర్పంచ్ మడకం సుభద్ర మాట్లాడుతూ దేశ సార్వభౌమత్వాన్ని కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, విద్యార్థులు క్రమశిక్షణతో చదివి దేశానికి మంచి పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సహోపాధ్యాయుడు నరేష్, స్థానిక ఉపసర్పంచ్ కుంజ సుజాత, ఆశ కార్యకర్తలు విద్యార్థులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## 108 సేవల్లో ప్రతిభ కృష్ణకు జిల్లాస్థాయిలో ప్రశంసాపత్రం

**తల్లాడ,ఆగస్టు 15(నవగీతం):** ఖమ్మం జిల్లాలో 80వ స్వతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా అత్యుత్తమ సేవలు అందించిన సత్తుపల్లి 108 ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ గొల్లమందల కృష్ణ జిల్లాస్థాయిలో ఘనమైన గుర్తింపు పొందారు. ఖమ్మంలో నిర్వహించిన వేడుకల్లో భాగంగా, తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మరియు ఖమ్మం జిల్లా కలెక్టర్ టి.ఎస్. దివాకర చేతుల మీదుగా కృష్ణ ప్రశంసాపత్రం అందుకున్నారు. అత్యవసర వైద్య సేవల్లో ఆయన కనబరిచిన అంకితభావం



మరియు నిరంతర సేవలకూ ఈ అరుదైన గౌరవం దక్కింది. ఈ సందర్భంగా సత్తుపల్లి ప్రాంతీయ ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ బి. సురేష్ నారాయణ, 108 సర్వీసెస్ ప్రోగ్రామ్ మేనేజర్ షేక్ నజీరుద్దీన్ మరియు జిల్లా మేనేజర్ ఆలేటి ప్రణయ్ కుమార్ తదితరులు కృష్ణను అభినందించి, భవిష్యత్తులో మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు.

## తల్లాడ మండలంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**తల్లాడ,ఆగస్టు 15(నవగీతం):** తల్లాడ మండలంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండలంలోని అన్నారుగూడెం, రామచంద్రాపురం మరియు తల్లాడ మేజర్ గ్రామపంచాయతీల్లో ఆయా గ్రామాల సర్పంచ్‌లు గొడ్ల ప్రభాకర్, తోట రామారావు, పెరిక నాగేశ్వరరావు తదితరులు జాతీయ జెండాలను ఆవిష్కరించి అమరవీరులకు నివాళులర్పించారు. తల్లాడ పట్టణంలోని రింగ్ రోడ్ సెంటర్‌లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొడుగునూరి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అలాగే తల్లాడ మండల సీపీఎం కార్యాలయంలో మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఎందరో మహానుభావులు, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగఫలితంగానే నేడు మనం స్వేచ్ఛా వాయువులు పీలుస్తున్నామని, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని స్పష్టం చేశారు. ఈ వేడుకల్లో తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు, ఎంపీడీవో అంబటి శ్రీధర్ రాజు, ఎంపీవో ఈవో హరికృష్ణ, ఉప సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, వివిధ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, వార్డు సభ్యులు, అంగన్వాడి టీచర్లు, ఆశ కార్యకర్తలు, గ్రామస్థులు మరియు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేశారు. గ్రామాల అభివృద్ధికి, పారిశుధ్యం మరియు మౌలిక వసతుల కల్పనకు అందరూ సమన్వయంతో కృషి చేయాలని ఈ సందర్భంగా నాయకులు పిలుపునిచ్చారు.

# 2047 నాటికి తెలంగాణను దేశంలో, ప్రపంచంలో అగ్రగామిగా నిలపడమే లక్ష్యం



**రాష్ట్ర మైనార్టీ సంక్షేమ, ప్రభుత్వ రంగ సంస్థల శాఖ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్**

**ఆగస్టు 15 నుంచి అర్హులైన కొత్త లబ్ధిదారులకు చేయూత పింఛన్ల ప్రక్రియ ప్రారంభం**

**జగిత్యాల జిల్లాలో 48,868 నూతన రేషన్ కార్డులు -- 87,837 మంది కుటుంబ సభ్యుల పేర్ల నమోదు**

**ఇందిరా మహిళా శక్తి కింద రూ.213.98 కోట్ల వడ్డీ లేని రుణాలు**

**10,860 ఇందిరమ్మ ఇండ్లకు మంజూరు -- 2,112 ఇళ్లు పూర్తి -- రూ.230.94 కోట్ల చెల్లింపులు**

**యాసంగిలో 55,141 మంది రైతుల నుంచి 3.97 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు -- రూ.745.13 కోట్లు చెల్లింపు**

**మూడు నియోజకవర్గాల్లో రూ.200 కోట్ల చొప్పున యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల ఏర్పాటు**

**జాతీయ గీతం వందేమాతరం ఆలాపనతో ప్రారంభమైన వేడుకలు -- ఆకట్టుకున్న ప్రభుత్వ శాఖల శకటాల ప్రదర్శన**

**స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన మంత్రి మహమ్మద్ అజారుద్దీన్**





**జగిత్యాల, ఆగస్టు15,(నవగీతం)** స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల స్ఫూర్తి, ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారి దార్శనిక నాయకత్వంలో 'తెలంగాణ రైజింగ్--2047' విజన్‌తో తెలంగాణను దేశంలో, ప్రపంచంలో అగ్రగామిగా నిలిపేందుకు ప్రజా ప్రభుత్వం అన్ని రంగాల్లో ముందుకు సాగుతోందని రాష్ట్ర మైనార్టీ సంక్షేమ, ప్రభుత్వ రంగ సంస్థల శాఖ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం జగిత్యాల పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి వేడుకల్లో మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమం జాతీయ గీతం వందేమాతరం ఆలాపనతో ప్రారంభమైంది. అనంతరం మంత్రి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, పాత్రికేయులు, విద్యార్థులకు హృదయపూర్వక స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

**సంక్షేమ పథకాలతో ప్రజలకు ఆర్థిక భరోసా**

జిల్లాలో అర్హులైన లబ్ధిదారులకు 3,53,166 నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ప్రారంభమవుతోందని మంత్రి తెలిపారు. జగిత్యాల జిల్లాలో 48,868 నూతన రేషన్ కార్డులు మంజూరు చేసి 87,837 మంది కుటుంబ సభ్యుల పేర్లను కొత్తగా నమోదు చేశామని చెప్పారు.వృద్ధులు, వితంతువులు తదితర 11 కేటగిరీలకు చెందిన 2,18,002 మంది లబ్ధిదారులకు ప్రతి నెల సుమారు రూ.47 కోట్ల పెన్షన్లు అందిస్తున్నామని తెలిపారు. అర్హులైన కొత్త లబ్ధిదారులకు ఆగస్టు 15 నుంచి కొత్త చేయూత పింఛన్ల ప్రక్రియను ప్రభుత్వం ప్రారంభిస్తోందన్నారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా జిల్లాలో ఇప్పటి వరకు 14,10,844 గ్యాస్ సిలిండర్లను రూ.500కే సరఫరా చేసి, రూ.44.79 కోట్ల సబ్సిడీ రాష్ట్ర ప్రభుత్వం భరించిందని తెలిపారు. 200 యూనిట్లలోపు విద్యుత్ వినియోగించే 2,44,408 సర్వీసులకు రూ.208.26 కోట్లు ప్రభుత్వం చెల్లించిందని చెప్పారు.

**మహిళా సాధికారతకు పెద్దపీట**

జిల్లాలో ఇప్పటి వరకు రూ.213.98 కోట్ల వడ్డీ లేని రుణాలు, 2026--27 ఆర్థిక సంవత్సరానికి రూ.21.25 కోట్ల వడ్డీ మాఫీ నిధులు అందించామని చెప్పారు. స్త్రీనిధి సంస్థ ద్వారా మహిళలకు రూ.18.20 కోట్ల రుణాలు అందించామని తెలిపారు. రూ.5 కోట్ల నిధులతో జిల్లా సమాఖ్య భవనం ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.మహిళలకు ఉచిత బస్సు రవాణా సౌకర్యాన్ని పెద్దఎత్తున వినియోగించుకుంటున్నారని, ఇప్పటి వరకు జిల్లాలో రూ.305.30 కోట్ల ప్రయోజనం కల్పించామని మంత్రి తెలిపారు.

**ఇందిరమ్మ ఇండ్లతో పేదలకు సొంతింటి కల సాకారం**

ప్రతి పేదవాడి సొంతింటి కలను సాకారం చేసేందుకు జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద దరఖాస్తు చేసుకున్న 10,860 మందికి ఇళ్లు మంజూరు చేశామని మంత్రి తెలిపారు. ఇప్పటికే 9,010 ఇళ్ల నిర్మాణాలు ప్రారంభం కాగా, 2,112 ఇళ్లు పూర్తయ్యాయి. ఇందుకోసం రూ.230.94 కోట్లు చెల్లించామని తెలిపారు.

**రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రాధాన్యత**

రైతు సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి స్పష్టం చేశారు. యాసంగి 2025--26లో 55,141 మంది రైతుల నుంచి 3,97,000 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి రూ.745.13 కోట్లు రైతుల ఖాతాల్లో నేరుగా జమ చేశామని చెప్పారు. ఇందిరమ్మ రైతు భరోసా కింద 2,30,014 మంది రైతులకు రూ.166.16 కోట్లు అందించామని, రైతు బీమా ద్వారా ఇప్పటి వరకు మరణించిన 5,424 మంది రైతు కుటుంబాలకు రూ.271.02 కోట్ల ఆర్థిక చేయూత అందించామని తెలిపారు. ఎల్‌నినో పరిస్థితులను తట్టుకునేలా తక్కువ నీటితో ఎక్కువ పంటలు సాగు చేసే విధంగా సూక్ష్మ నీటిపారుదల పథకం ద్వారా 288 ఎకరాల్లో 115 మంది రైతులకు రూ.79 లక్షల విలువైన పరికరాలకు అనుమతి ఇచ్చామని తెలిపారు.జిల్లాలో ఇప్పటి వరకు 545 ఎకరాల్లో కూరగాయలు, 302 ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగు చేపట్టగా, ఇందుకు రూ.1.74 కోట్ల నగదును రైతుల ఖాతాల్లో జమ చేశామని చెప్పారు. మల్చింగ్ పద్ధతిలో 102 మంది రైతులు 150 ఎకరాల్లో కూరగాయల సాగు చేపట్టగా రూ.13 లక్షలు రైతుల ఖాతాల్లో జమ చేశామని తెలిపారు.

**విద్యారంగానికి అత్యధిక ప్రాధాన్యత**

2026--27 విద్యా సంవత్సరం నుంచి ప్రీ-ప్రైమరీ నుంచి ఇంటర్మీడియట్ వరకు చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన పోషకాలతో కూడిన బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని రాష్ట్రంలో త్వరలో ప్రారంభిస్తున్నామని మంత్రి తెలిపారు. జగిత్యాల జిల్లాలో తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ కోసం జిల్లా పరిషత్ హై స్కూల్ చిల్వకోడూర్, గొల్లపల్లి మండలం; జిల్లా పరిషత్ హై స్కూల్ అంతర్గాం, జగిత్యాల గ్రామీణ మండలం జిల్లా పరిషత్ హై స్కూల్ సాతారం, మల్లాపూర్ మండలం ఎంపికయ్యాయని తెలిపారు. విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి బోధన అందించేందుకు జిల్లాలోని మూడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల ఏర్పాటుకు ప్రతి నియోజకవర్గానికి రూ.200 కోట్ల చొప్పున మంజూరు చేశామని తెలిపారు. అక్టోబర్ 2024 నుంచి విద్యార్థులకు 200 శాతం కాస్మెటిక్ ఛార్జీలు , 40 శాతం డైట్ ఛార్జీలు పెంచడంతో పాటు కామన్ డైట్ మెనూ అమలు చేస్తున్నామని చెప్పారు.

**మైనార్టీల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు**

జిల్లాలో మైనార్టీ మహిళలకు 598 కుట్టుమిషన్లు, 150 మంది యువతకు స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణ అందించామని మంత్రి తెలిపారు. రేవంత్ అన్న సహారా కింద 15 మంది లబ్ధిదారులకు రూ.15 లక్షలు, ఇందిరమ్మ మైనార్టీ మహిళా యోజన ద్వారా 76 మంది లబ్ధిదారులకు రూ.38 లక్షలు మంజూరు చేశామని చెప్పారు.

**వైద్య రంగంలో మెరుగైన సేవలు**

జిల్లాలో 102 ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు, 6 బస్తీ దవాఖానాలు, 17 పీహెచ్‌సీలు, 5 పట్టణ ఆరోగ్య కేంద్రాలు, 3 సీహెచ్‌సీలు, మాతా శిశు కేంద్రం, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ద్వారా ప్రజలకు వైద్య సేవలు అందుతున్నాయని మంత్రి తెలిపారు.ఏప్రిల్--జూలై 2026 వరకు జిల్లాలో జరిగిన 3,046 ప్రసవాల్లో 2,149 ప్రసవాలు ప్రభుత్వ ఆసుపత్రుల్లో జరిగాయని చెప్పారు. 8 మహిళా క్లినిక్‌లలో 8,447 మంది మహిళలకు పరీక్షలు నిర్వహించామని, టీ-డయాగ్నస్టిక్స్ ద్వారా 93,564 మంది నుంచి నమూనాలు సేకరించి 3,83,000 ఉచిత పరీక్షలు నిర్వహించామని తెలిపారు.ఆర్ బి ఎస్ కె ద్వారా 79,189 మంది విద్యార్థులను పరీక్షించి 3,895 మందికి చికిత్స, 3,933 మంది బాలికలకు హెచ్ పివి టీకాలు అందించామని చెప్పారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా రూ.10 లక్షల వరకు ఉచిత వైద్యం అందిస్తూ ఈ ఏడాది 5,767 చికిత్సలకు రూ.23 కోట్లు ఖర్చు చేశామని తెలిపారు.

**రహదారులు, మౌలిక వసతుల అభివృద్ధి**

రహదారులు, భవనాల శాఖ ద్వారా జిల్లాలో రూ.1,084.83 కోట్లతో 292 పనులు మంజూరు కాగా, అందులో 224 పనులు పూర్తయ్యాయి, 69 పనులు పురోగతిలో ఉన్నాయని మంత్రి తెలిపారు.జిల్లాలో 1,06,814 మంది నిర్మాణ కార్మికులుగా నమోదు చేసుకోగా, వివిధ పథకాల కింద 16,350 మంది కార్మికులకు రూ.61.9 కోట్ల ప్రయోజనం కల్పించామని చెప్పారు. నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ ద్వారా 6,761 మంది కార్మికులకు వివిధ రంగాల్లో శిక్షణ అందించి, రూ.3.73 కోట్ల విలువైన స్టైపెండ్ అందించామని తెలిపారు.

**భూ భారతి, సహకార రంగానికి ప్రాధాన్యత**

భూ భారతి చట్టం అమలులో భాగంగా జిల్లాలో నక్షాలు లేని 20 గ్రామాలను ఎంపిక చేసి సర్వే పనులను వేగవంతంగా చేపడుతున్నామని మంత్రి తెలిపారు.జిల్లాలోని 51 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు అందిస్తున్నామని చెప్పారు. జిల్లాలో అదనంగా 52.50 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో 15 ఆధునిక గోదాములను రూ.31.50 కోట్లతో నిర్మించామని తెలిపారు.2026--27 సంవత్సరానికి 100 శాతం సబ్సిడీపై జిల్లాలోని 763 చెరువుల్లో కోటి 69 లక్షల 52 వేల చేప పిల్లలను పంపిణీ చేస్తున్నామని మంత్రి తెలిపారు.

**ఆకట్టుకున్న ప్రభుత్వ శాఖల శకటాల ప్రదర్శన**

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా వివిధ ప్రభుత్వ శాఖలు తమ శాఖల ద్వారా అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతిబింబించేలా శకటాల ప్రదర్శన నిర్వహించాయి. డీఆర్‌డీఏ, హౌసింగ్, ఉద్యానవన శాఖ, జిల్లా సంక్షేమ శాఖ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ , మత్స్యశాఖ, పోలీస్ శాఖ, అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన శకటాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఆయా శాఖలు అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలకు అందిస్తున్న సేవలను శకటాల ద్వారా ప్రదర్శించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, వివిధ ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన స్టాళ్ల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పోలీస్ డాగ్ స్క్వాడ్ బృందం, అగ్నిమాపక శాఖ సిబ్బంది తమ విధుల్లో భాగంగా నిర్వహించే వివిధ కార్యకలాపాలు, అత్యవసర పరిస్థితుల్లో చేపట్టే రక్షణ చర్యలను ప్రదర్శించి ప్రజలను ఆకట్టుకున్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన అధికారులు, ఉద్యోగులను అభినందించారు. మహిళా సంఘాలకు రుణాల చెక్కులను పంపిణీ చేశారు. 675 స్వయం సహాయక సంఘాలకు రూ.75 కోట్ల బ్యాంకు లింకేజీ రుణాలు 1,053 స్వయం సహాయక సంఘాలకు స్త్రీనిధి ద్వారా రూ.18.20 కోట్లు, మెప్మ 32 సంఘాలలో 186 మంది లబ్ధిదారులకు 13.93 కోట్ల రుణాలకు సంబంధించిన చెక్కులను మంత్రి లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం పరేడ్ గ్రౌండ్ లో ఏర్పాటుచేసిన వివిధ శాఖల స్టాళ్లను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా అర్హులైన లబ్ధిదారులకు జగిత్యాల జిల్లాలోని 20 మండలాలలో ఒక మండలంకు 5 రేషన్ స్మార్ట్ కార్డులు చొప్పున మొత్తం 100 నూతన స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ , ఎస్పీ అశోక్ కుమార్, జగిత్యాల స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ గ్రంథాలయ సంస్థ చైర్మన్ దినేష్ , మున్సిపల్ ఛైర్పర్సన్ ఎస్.వాణి, మార్కెట్ కమిటీ చైర్మన్లు ప్రజాప్రతినిధులు, అదనపు కలెక్టర్లు బి.రాజ గౌడ్, బి.ఎస్. లత,డి.ఆర్.ఓ. ప్రసాద్, ఆర్ డి ఓ లు, జిల్లా అధికారులు, పోలీస్ అధికారులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, పాత్రికేయులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలి










**నేటి స్వేచ్ఛ వెనుక ఎన్నో త్యాగాలు, పోరాటాలు ఉన్నాయి**

**మూడు ప్రాంతాల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్**

**జగిత్యాల, ఆగస్టు-15,(నవగీతం)** స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ తెలిపారు.స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ జగిత్యాల జిల్లాలోని మూడు ప్రాంతాల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. తొలుత కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో, అనంతరం జెడ్పీ కార్యాలయంలో జిల్లా ప్రత్యేక అధికారి హోదాలో జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం కలెక్టరేట్‌లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ మాట్లాడుతూ, భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించడం వెనుక ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల అపారమైన త్యాగాలు, పోరాటాలు ఉన్నాయని అన్నారు. ఎన్నో కష్టాలను, అవరోధాలను ఎదుర్కొని, దేశం కోసం ప్రాణాలను సైతం త్యాగం చేసిన మహనీయుల పోరాట ఫలితమే నేడు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛ అని పేర్కొన్నారు.

స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ప్రతి ఒక్కరూ ఎల్లప్పుడూ స్మరించుకోవాలని, వారి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని దేశాభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్యం కేవలం హక్కులను అనుభవించడమే కాకుండా బాధ్యతలను నిర్వర్తించాల్సిన బాధ్యతను కూడా మనపై ఉంచిందని తెలిపారు.ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలకు మరింత బాధ్యతాయుతంగా, నిబద్ధతతో సేవలందించాలని, ప్రజా సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ పనిచేయాలని సూచించారు. ప్రతి పౌరుడు తన విధులను నిజాయితీగా నిర్వర్తిస్తూ దేశ ప్రగతిలో భాగస్వామి కావాలని కోరారు.

దేశ ఐక్యత, సమగ్రత, ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ ముందుకు సాగాలని, స్వాతంత్ర్య సమరయోధులు కలలుగన్న అభివృద్ధి చెందిన భారతదేశ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమాల్లో జిల్లా అధికారులు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నవగీతం
తెలుగు దినపత్రిక
ఆదివారం
16 ఆగస్టు 2026




# సైరాబాను ఫస్ట్ లుక్ విడుదల

హీరో ఆది సాయికుమార్ కథానాయకుడిగా నటిస్తున్న సరికొత్త తెలుగు చిత్రం 'సైరాబాను' ఫస్ట్ లుక్ పోస్టర్‌ను నేడు, స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా ఆఫీషియల్ గా రిలీజ్ చేశారు. ఈ సినిమాలో ఆది సాయికుమార్ సరసన 'మసూద' చిత్రంతో మంచి గుర్తింపు తెచ్చుకున్న బాంధవి శ్రీధర్ హీరోయిన్‌గా నటిస్తోంది. హాస్య మూవీస్ పతాకంపై ప్రముఖ నిర్మాత రాజేష్ దండా ఈ క్రేజీ ప్రాజెక్ట్‌ను ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తుండగా, ఈ చిత్రం ద్వారా ఫణి కృష్ణ సిరికి దర్శకుడిగా తెలుగు చిత్రసీమకు పరిచయం అవుతున్నారు. ఈ సినిమా విభిన్న సంస్కృతుల నేపథ్యంలో సాగే ఒక పవర్‌ఫుల్ అండ్ వైబ్రెంట్ లవ్ స్టోరీగా తెరకెక్కుతోంది. ఔట్ అండ్ ఔట్ కామెడీ, ఎమోషనల్ ఫ్యామిలీ డ్రామా ఎలిమెంట్స్‌తో రూపొందుతున్న ఈ చిత్రానికి ప్రముఖ మ్యూజిక్ డైరెక్టర్ శేఖర్ చంద్ర స్వరాలను అందిస్తున్నారు. శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ మూవీకి సంబంధించిన మరిన్ని వివరాలను త్వరలోనే చిత్ర యూనిట్ ప్రకటించనుంది. అయితే పోస్టర్‌లోని నేపథ్యం కథను మరింత ఆసక్తికరంగా మారుస్తోంది. ఒకవైపు హిందూ దేవాలయం, మరోవైపు ఇస్లామిక్ శైలిలో నిర్మించిన కట్టడం రెండు విభిన్న ప్రపంచాలను ఒకే ఫ్రేమ్‌లో నిలబెట్టినట్లుగా అనిపిస్తోంది. మధ్యలో ఎగురుతున్న తెల్ల పావురాలు శాంతి, ప్రేమకు ప్రతీకగా నిలుస్తూ పోస్టర్ లుక్ మాత్రం ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. ఈ సినిమాలో హీరో ఆది సాయికుమార్ పక్కా తెలుగు సాంప్రదాయాలు, పద్ధతులు ఉన్న కుటుంబానికి చెందిన యువకుడిగా నటిస్తున్నారు. అలాగే, హీరోయిన్ బాంధవి శ్రీధర్ ఆధునిక ఆలోచనలు ఉన్న ముస్లిం యువతి (సైరాబాను) పాత్రలో కనిపిస్తున్నారు. వేర్వేరు నేపథ్యాలు, ఆచారాలు ఉన్న ఈ ఇద్దరి మధ్య ప్రేమ ఎలా చిగురించింది, వారి ప్రేమను గెలిపించుకోవడానికి ఎలాంటి ఇబ్బందులు పడ్డారు అనేదే ఈ సినిమా కథాంశంగా తెరకెక్కుతున్నట్లు తెలుస్తోంది. దర్శకుడు ఫణి కృష్ణ సిరికి ఈ ప్రేమకథను ఎమోషనల్‌గానే కాకుండా, రెండు కుటుంబాల మధ్య జరిగే ఔట్ అండ్ ఔట్ ఫ్యామిలీ కామెడీ ఎంటర్‌టైనర్‌గా కూడా తెరకెక్కిస్తున్నారు.




# కట్టలు తెంచుకున్న రోమాన్స్.. హుషారు పిట్టలు !

యువతరమే లక్ష్యంగా తీర్చిదిద్దిన తాజా చిత్రం 'హుషారు పిట్టలు'. ఏషియన్ సురేశ్ ఫిల్మ్స్ లాంటి పెద్ద సంస్థ దీన్ని స్వయంగా విడుదల చేస్తుండటం.. ప్రేక్షకుల దృష్టి ఈ సినిమాపై పడింది. రవి (అన్ష్) టాపర్. టెన్త్‌లో స్కూల్ ఫస్ట్. చదువు తప్ప మరో ధ్యాస లేని ఆ కుర్రాడిని.. ఊళ్లోని బాలు గ్యాంగ్ అశ్లీల వీడియోలు చూపించి చెడగొడుతుంది. దీంతో పుస్తకాల్ని పక్కకు పెట్టేసి అమ్మాయిల్ని పడేసే పనిలో పడతాడు. ఈ క్రమంలోనే అదే ఊరిలో ఉండే చిట్టి (వాసవి గణెళిశన్)ని ఇష్టపడతాడు. అప్పటికే అతనిపై ఆకర్షణతో ఉన్న ఆమె కూడా అతడికి దగ్గరవుతుంది. పరిపక్వత లేని ఆ వయసులో వాళ్లిద్దరూ హద్దులు దాటేస్తారు. ఓరోజు అలా కలిసి ఉండగా తల్లిదండ్రులకు దొరికిపోతారు. మరి ఆ తర్వాత ఏమైంది? తమ పిల్లల్ని అలా చూడకూడని స్థితిలో చూసిన ఆ తల్లిదండ్రులు ఏమైపోయారు? ఆ బాధని గుండెల్లో దాచుకుని ఎలాంటి కఠిన నిర్ణయాలు తీసుకున్నారు? ఓవైపు అమ్మానాన్నల వ్యతిరేకతను.. సమాజం నుంచి ఎదురయ్యే ఛీత్కారాలను ఎదుర్కొంటూ ఆ జంట తమ ప్రేమ కోసం ఏం చేశారు? దాని వల్ల వాళ్ల జీవితాల్లో చోటు చేసుకున్న పరిణామాలేంటి? ఆఖరికి వాళ్లు ఒక్కటయ్యారా.. లేదా? చిన్న వయసులో తెలిసీ తెలియక చేసిన తప్పు వల్ల ఆఖరికి వాళ్ల జీవితాలు ఎలా మారాయి? అన్నది మిగిలిన కథ. ఇది యువతరం లక్ష్యంగా రూపొందిన సినిమా. టీజర్.. ట్రైలర్‌లతోనే ఈ చిత్ర కంటెంట్ ఏంటి? ఎంత బోల్డ్‌గా ఉంటుందనే దానిపై స్పష్టత ఇచ్చేశారు. 'బస్ స్టాప్', 'ఈరోజుల్లో..' లాంటి చిత్రాల ఛాయల్లోనే సాగుతుంది. సినిమాలో సింహభాగం అడల్ట్ కంటెంట్‌తో నవ్వులు పంచి.. ఆఖరిలో ఎమోషనల్ టచ్‌తో చిన్న సందేశం ఇచ్చి ప్రేక్షకుల్ని థియేటర్ నుంచి బయటికి పంపుతుంది. ఇది పిల్లలతో పాటు తల్లిదండ్రులు చూడాల్సిన చిత్రమే అయినప్పటికీ.. ఆ అడల్ట్ కంటెంట్‌ని స్వీకరించే సాహసం చేస్తారా అన్నది సందేహమే. నాయకా నాయికల పాత్రల పరిచయం.. ఒకరిపై ఒకరికి ఆకర్షణ.. ఫోన్ ముచ్చట్లు.. హద్దులు దాటి దగ్గరయ్యేందుకు చేసే ప్రయత్నాలు.. కథలో సంఘర్షణని రగిలించేలా ఉంటాయి. అంత వరకు చాటుమాటుగా సాగిన రవి – చిట్టీల వ్యవహారం ఇంటిదాకా చేరడంతో ద్వితీయార్థం ఆసక్తికరంగా మొదలవుతుంది. కాకపోతే ఆయా సన్నివేశాలన్నీ ఊహలకు అందేలా ఉంటాయి. ఇక ఎప్పుడైతే వీళ్లు రెడ్ హ్యాండెడ్‌గా ఇంట్లో వాళ్లకి దొరికిపోతారో అక్కడి నుంచి కథ సీరియస్ టోన్‌లోకి టర్న్ తీసుకుంటుంది. రవి – చిట్టి తప్పటడుగులు వేయడం వెనకున్న కారణాల్ని బలంగా చెప్పే ప్రయత్నం చేశారు. పిల్లలు ఎదురుగా తల్లిదండ్రులు చేసే పనులు వాళ్ల వ్యక్తిత్వాలపై ఎలాంటి ప్రభావం చూపిస్తాయి.. అతి గారాబం.. తప్పుడు స్నేహాలు, సెల్ ఫోన్ వాడకం వాళ్లని ఎలా తప్పుడు దారుల్లో నడిచేలా పురిగొల్పుతాయన్నది కళ్లకు కట్టినట్లు చూపించారు. పరిణతి లేని ప్రేమికుల్లా ఆ రెండు పాత్రల్లో అన్ష్, వాసవి సహజమైన నటనతో ఆద్యంతం అలరించారు. రొమాంటిక్ సీన్స్ తో పాటు భావోద్వేగ భరిత సన్నివేశాల్లోనూ మెప్పించారు. ముఖ్యంగా చిట్టి పాత్రలో వాసవి చెప్పే డైలాగ్స్.. శైలు పాత్రని ఇబ్బంది పెడుతూ తను చేసే హంగామా యువతకి బాగా వినోదాన్ని పంచిస్తుంది. కథానాయిక తండ్రి పాత్రలో గోవర్ధన్, హీరో తల్లిదండ్రులుగా సునీత, రమేష్ ఆకట్టుకుంటారు. ఇది తెలిసిన కథే అయినా.. యువతరాన్ని ఆకట్టుకునేలా మలచడంలో దర్శకుడు విజయం సాధించాడు.

# శ్రీవిష్ణు 'కామ్రేడ్ కళ్యాణ్' రిలీజ్ డేట్ ఫిక్స్.. ఆసక్తికరంగా ఫస్ట్ లుక్


వైవిధ్యమైన కథలు, ప్రత్యేకమైన పాత్రలతో ప్రేక్షకులను అలరించే టాలీవుడ్ హీరో శ్రీవిష్ణు నటిస్తున్న తాజా చిత్రం 'కామ్రేడ్ కళ్యాణ్'. స్వాతంత్ర్య దినోత్సవ కానుకగా ఈ చిత్రానికి సంబంధించిన మేజర్ అప్‌డేట్‌ను మేకర్స్ అధికారికంగా విడుదల చేశారు. ఈ సినిమాను ప్రపంచవ్యాప్తంగా అక్టోబర్ 9న గ్రాండ్‌గా విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. విప్లవం సృష్టించడానికి కాకుండా, థియేటర్లలో పూర్తి స్థాయి నవ్వుల విప్లవాన్ని పంచడానికి 'కామ్రేడ్ కళ్యాణ్' వస్తున్నాడని చిత్ర యూనిట్ సోషల్ మీడియా వేదికగా వెల్లడించింది. 1990ల కాలం నాటి వింటేజ్ ఫ్లేవర్‌లో.. ఆంధ్రా–ఒడిశా సరిహద్దులోని మాడుగుల నేపథ్యంతో ఈ పీరియడ్ యాక్షన్ కామెడీ ఎంటర్‌టైనర్ తెరకెక్కుతోంది. ఈ చిత్రంలో శ్రీవిష్ణు సరసన మహిమా నంబియార్ కథానాయికగా నటిస్తుండగా, సత్య, ముక్కు అవినాష్‌తో పాటు పలువురు ప్రముఖ తారాగణం కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి జానకిరామ్ మారెళ్ల దర్శకత్వం వహిస్తుండగా, కోన వెంకట్ సమర్పిస్తున్నారు. వెంకట కృష్ణ కర్నాటి, సీత కర్నాటి నిర్మాతలుగా వ్యవహరిస్తున్న ఈ సినిమాకు విజయ్ బుల్గానిన్ సంగీతం అందిస్తుండగా, భాస్కరభట్ల సాహిత్యం సమకూరుస్తున్నారు. విభిన్నమైన మాస్ లుక్‌లో శ్రీవిష్ణు కనిపిస్తున్న ఈ చిత్రానికి సంబంధించిన ప్రమోషన్ కార్యక్రమాలను త్వరలోనే మరింత వేగవంతం చేయనున్నారు.




# ది ఇండియన్ బార్డర్.. దేశభక్తి ఉప్పొంగేలా 'జిందా రహేన్ తో డ్యూటీ' సాంగ్




ఆదిత్య మీనన్, అజయ్, మురళీమోహన్, కిరణ్ యార్లగడ్డ, ఆదర్శ్ సింధు తులానీ, మేఘ శ్రీ లీడ్ రోల్స్‌లో నటిస్తోన్న చిత్రం ది ఇండియన్ బార్డర్ డీఎస్ బాషా డైరెక్ట్ చేస్తున్నాడు. ఈ మూవీ నుంచి ఇండిపెండెన్స్ డే కానుకగా 'జిందా రహేన్ తో డ్యూటీ' అంటూ సాగే సాంగ్‌ను లాంచ్ చేశారు. డీఎస్ బాషా రాసిన ఈ పాటను ఆనంద్ మంత్ర కంపోజిషన్‌లో శర్వాణా పాడాడు. సరిహద్దులో జవాన్ల త్యాగాలు, ధైర్య సాహసాలను గుర్తు చేసేలా.. నరనరాల్లో దేశ భక్తిని రగిల్చేలా సాగుతోంది. పాలస్తీనా వార్ టైంలో తనలో ఈ కథ పుట్టిందని సాంగ్ ఈవెంట్‌లో రైటర్ కమ్ హీరో కిరణ్ యార్లగడ్డ అన్నాడు. డీఎస్ భాషా కథకు ఓ రూపాన్ని తీసుకొచ్చారు. సైనికుడు, సైనికుడి భార్య చేసే త్యాగాలను ఈ సినిమాలో చూపించామన్నాడు. ది ఇండియన్ బార్డర్ సైనికుడి త్యాగం, ఆలోచనలు, గొప్పదనం చెప్పేలా ఉంటుందని డైరెక్టర్ డీఎస్ బాషా అన్నారు. అందుకే ఈ సాంగ్‌ను కూడా సైనికుడికి అంకితం చేసేలా తీశాం. మనమంతా ఈ రోజు ఇక్కడ సంతోషంగా ఉన్నామంటే.. అందుకు కారణం సైనికుడు చేసే త్యాగమే. కిరణ్ చెప్పిన కథ నాకు చాలా బాగా నచ్చింది. ఇంత మంచి కథలో భాగమవ్వడం నాకు సంతోషంగా ఉందని డైరెక్టర్ డీఎస్ బాషా చెప్పుకొచ్చారు.




# విజయ్ రణబాలి నుంచి పోస్టర్ విడుదల

స్వాతంత్ర్య దినోత్సవ కానుకగా రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ నటిస్తున్న భారీ పీరియాడిక్ యాక్షన్ డ్రామా 'రణబాలి' సినిమా నుంచి మేకర్స్ ఒక పవర్‌ఫుల్ పోస్టర్‌ను విడుదల చేశారు. దర్శకుడు రాహుల్ సంకృత్యాన్ తెరకెక్కిస్తున్న ఈ చిత్రం 1854–1878 కాలంలో రాయలసీమ నేపథ్యంలో బ్రిటిష్ వలస పాలనకు వ్యతిరేకంగా సాగే చారిత్రక పోరాటం ఆధారంగా రూపుదిద్దుకుంటోంది. 'మరపురాని చరిత్రలోని అత్యంత సాహసోపేతమైన అధ్యాయం అనే ట్యాగ్‌లైన్‌తో ఈ పోస్టర్ హైలైట్ అవుతోంది. ఈ పోస్టర్‌లో విజయ్ దేవరకొండ రక్తం, మట్టితో కూడిన యుద్ధ వీరుడి రూపంలో కనిపిస్తున్నారు. ఆయన పొడవుగా ఉన్న జుట్టు, మీసం, ఒంటిపై గాయాలు ఈ పాత్ర తీవ్రతను తెలియజేస్తున్నాయి. జాతీయ జెండా ఆయన భుజంపై ఒక యోధుడి కవచంలా కప్పబడి ఉంది. దీనికి ఉన్న రక్తపు మరకలు స్వాతంత్ర్య పోరాటంలోని త్యాగాన్ని ప్రతిబింబిస్తున్నాయి. ఇక ప్రస్తుతం ఇందుకు సంబంధించిన లుక్ వైరల్‌గా మారింది. ఈ చిత్రంలో విజయ్ సరసన రష్మిక మందన్న నటిస్తుండగా, హాలీవుడ్ నటుడు ఆర్నాల్డ్ వోస్లూ (ది మమ్మీ ఫేమ్) కీలక పాత్రలో కనిపించనున్నారు. ఈ చిత్రం త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది.

Printed Published, Owned by PEMBI MAHENDHAR Printed at Saketh Publications, 312. Trinetra Complex, Sangareddy, Telangana 502001.
Published from 11-65/49, PEDDAMMAWADA, MALLAPUR, JAGITIAL, TELANGANA - 505331. PH: 9912484184.
Email : navageetamnews@gmail.com PRGI.NO:TGTEL/26/A2002. EDITOR: PEMBI MAHENDHAR.